ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams. "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

బ్యాజువల్	249 సెం మీ వరకు	సెం మీ	రు 4-00
కంట్రాక్టు	250 సెం మీ	12 నెలలకు	3-00
కంపెనీ, టెండరు, కోరు నోటీసులు			5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		సెం మీ	రు 4-00
ప్యానల్స్ బ్యాజువల్			రు. 20/-
కంట్రాక్టు 120 ప్యానల్స్-12 నెలలు			రు 25/-

(సర్చార్జి 10% అదనం)
వివరాలకు :- అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజెంటు ద్వారా	మఫస్సిల్ ఏజెంటు ద్వారా	నేరుగా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అం సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర)

సంపుటి: 12 సంచిక 350 * సికిందరాబాద్ 27—9—1972 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

వెంటనే 28 కోట్ల విడుదలకోరుతూ కేంద్రానికి అత్యవసర సందేశం

సహాయం అందని కారణంగా కరవు పనులకు ఆటంకాలు

ముఖ్యమంత్రి నియమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 26

రాష్ట్రంలో తీవ్ర అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా రానున్న రెండు నెలల పాటు ప్రారంభోత్సవాలవంటి లాంఛనపు కార్యక్రమాలకు హాజరుకాలేనని ముఖ్యమంత్రి శ్రీ వి వి నరసింహారావు ప్రకటించారు

ప్రతిపక్ష విలేకరులతో మాటాడుతూ ముఖ్యమంత్రి కరవు పరిస్థితిని ఎదుర్కొనడానికి తమకు ఏకాగ్రత అవసరమని జిల్లాలలో పర్యటిస్తున్న మంత్రులందరూ తనకు నివేదికలు పంపుతున్నారని అన్నారు

శ్రీ నరసింహారావు నేడు వివిధ శాఖాధిపతులు సమావేశాన్ని ఏర్పాటుచేసి సహాయక కార్యక్రమాలను అందుబాటులోఉన్న వనరులను సమీక్షించారు

28కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రికి అత్యవసర సందేశం పంపుతున్నది ప్రధాని రాష్ట్రంలో పర్యటించినప్పుడు సహాయం ఇస్తామని హామీనిచ్చారు కేంద్ర ప్రభుత్వంఎంతో మొత్తం విడుదల చేయబోదు ఈ ఆలస్యం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం పనులను వేగంగా కార్యక్రమాలతోకలిపి చేపడుతోంది అన్నారు

శ్రీ నరసింహారావు నేడు వివిధ శాఖాధిపతులు సమావేశాన్ని ఏర్పాటుచేసి సహాయక కార్యక్రమాలను అందుబాటులోఉన్న వనరులను సమీక్షించారు

28కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రికి అత్యవసర సందేశం పంపుతున్నది ప్రధాని రాష్ట్రంలో పర్యటించినప్పుడు సహాయం ఇస్తామని హామీనిచ్చారు

జిలాలఅధికారులు ఇంతవరకు కేటాయించిన మొత్తాలను ఖర్చుచేయడమేగాక, 26 శాతం ఎక్కువ కూడా ఖర్చుచేశారు

ఈనెల 29వ తేదీనాడు ఢిల్లీలోజరిగినప్పుడు కేంద్రం జాగరూకత చేసిన మొత్తాలన్నత్వరగా విడుదలచేసేటట్లు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తారు ఈ విషయంలో ఆయన ప్లానింగ్ కమీషన్ అధికారులతో ఇప్పుడు ట్రంక్ కాల్స్‌లో మాట్లాడుతున్నారని కూడా అధికారులు పేర్కొన్నారు

ప్రతివ్యక్తికీ పనికల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ సెప్టెంబర్ 26

కరవు నివారణ పనులలో ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యమల్లా ఏపని లేనివారికందరికి పని కల్పించడమేనని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు వివరించారు

రాయలసీమలో నెలూరుజిలాలో అనావృష్టికి గురైన ప్రాంతాలలో పర్యటించి వచ్చిన ముఖ్యమంత్రి విలేకరులతో మాటాడుతూ అవసరమైతే త్వరలో చొటలాకరవు పనులను వేగంగా కార్యక్రమాలతోకలిపి చేపడుతామని అన్నారు

శ్రీ నరసింహారావు నేడు వివిధ శాఖాధిపతులు సమావేశాన్ని ఏర్పాటుచేసి సహాయక కార్యక్రమాలను అందుబాటులోఉన్న వనరులను సమీక్షించారు

28కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రికి అత్యవసర సందేశం పంపుతున్నది ప్రధాని రాష్ట్రంలో పర్యటించినప్పుడు సహాయం ఇస్తామని హామీనిచ్చారు

కరవునివారణ నిధులు దుర్వినియోగం కారాదని వెంగళరావు హెచ్చరిక

ఖమ్మంజిలాకు మరో 44 లక్షలు మంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)
ఖమ్మం సెప్టెంబర్ 26

ఖమ్మంజిలాలో కరవునివారణ కార్యక్రమాలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇంతకు ముందు ఇచ్చిన 31 లక్షల రూపాయలు కాకుండా మరో 44 లక్షలు మంజూరు చేసినట్టు పరిశ్రమమంత్రి శ్రీ జంగం వెంగళరావుగారు నేడు ఇక్కడ కలెక్టరాఫీసులో అధికారులు అనధికారులు పాల్గొన్న ఒక సమావేశంలో మాటాడుతూ వెల్లడించారు

అనావృష్టి బాధితులకోసం మంజూరు చేసిన ధనాన్ని సక్రమంగా వినియోగించవలసిందిగా మంత్రి అధికారులను ఉద్బోధించారు నిధుల దుర్వినియోగం జరిగితే కఠినచర్య తీసుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు

మంజూరైన నిధులు చాలవని అధనంగా కొంత మొత్తాన్ని కేటాయించవలసిందనీ సమావేశంలో పాల్గొన్న స్థానికనాయకులు మంత్రికి విజ్ఞప్తి చేసారు

హౌస్‌సర్జన్ల సమ్మె ప్రభావం శూన్యమని డి.ఎం.ఎస్. ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26

రాష్ట్రంలోని హౌస్‌సర్జన్లు సీనియర్ హౌస్‌సర్జన్లు పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు తమ కోర్కెలు సాధనకై గత అర్ధరాత్రినుండి నిరవధికసమ్మె ప్రారంభించారు

కోర్కెల సాధనకు సమ్మెలో హృదయపూర్వకంగా పాల్గొంటున్నందుకు రాష్ట్ర కార్యాచరణసమితి హౌస్‌సర్జన్లను, సీనియర్ హౌస్‌సర్జన్లను పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులను అభినందించింది

సమ్మెవల్ల ఆస్పత్రులలో పరిస్థితిఅంతగా దిగజారిపోలేదని ఉన్నదని కార్యాచరణ సమితి పేర్కొన్నది

అయితే హౌస్‌సర్జన్లు సీనియర్ హౌస్‌సర్జన్ల సమ్మెవల్ల ఆస్పత్రులలో పనికి ఏ మాత్రం అంతరాయం ఎర్పడలేదని తనకు వార్తలందినట్లు వైద్యారోగ్యశాఖ డైరక్టర్ అన్నారు

హౌస్‌సర్జన్లు పోస్ట్‌గ్రాడ్యుయేట్ల పనిని నిర్వహించవలసిందిగా ఆస్పత్రుల అధికారులు 'పారామెడికల్' ఉద్యోగులను కోరుతున్నట్లు కార్యాచరణసమితి ఒక ప్రకటనలో ఆరోపించింది

సమ్మెవల్ల ఎమర్జెన్సీ కాజువాల్టీ విభాగాలలో పనికి అంతరాయం కలిగినిట్లు కార్యాచరణసమితి పేర్కొన్నది

"పేషెంట్లను రెఫర్ చేయడం మొదలుపెట్టి చాలాకాలమైనది పలువురు ఇబ్బందులకు పోవడంతో తమను డిస్చార్జ్ చేయవలసిందిగా కొందరు పేషెంట్లు కోరుతున్నారు కాజువాల్టీ విభాగంలో పరిస్థితి మరీ అధ్వాన్నంగాఉంది" అని కార్యాచరణ సమితి తన ప్రకటనలో వివరించింది

హౌస్ సర్జన్లు పోస్ట్ గ్రాడ్యుయేట్లసమ్మె వలవిశాఖపట్టణంలోని కింగ్‌జార్జ్ ఆస్పత్రిపై ప్రభావం పడినది

ఆంధ్ర మెడికల్ కాలేజి అభ్యుదయ విద్యార్థి వేదిక కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ ఈ సమ్మెను బలపరచారు ఆంధ్ర మెడికల్ కాలేజి విద్యార్థులు కూడా ఈ సమ్మెలో చేరారు మూతరక్త పరీక్షలు లాబొరేటరీ పనులు ఇన్‌పేషంట్ చికిత్సను ఇవ్వడంవంటి పనులు కింగ్‌జార్జ్ ఆస్పత్రిలో సాగలేదు

ఆస్పత్రులలో అడ్మిషను పరిమితం చేశారు ముందటిసంవత్సరం డిగ్రీకోర్సులో ఇంగ్లీషులో బోధనను కొరుతూ ఎవిఎన్ కళాశాల విద్యార్థులు సమ్మెను ప్రారంభించి నేటికి రెండు రోజులైనది

పాకిస్తాన్‌లోని భారత యుద్ధఖైదీలకు కానుకలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో కేంద్ర మంత్రిమండలి పాకిస్తాన్‌లోని భారత యుద్ధఖైదీలకు కానుకలను పంపిస్తున్నది

తిరుపతికి విమాన సర్వీస్ ప్రారంభం నవంబర్ 7కు వాయిదా

మద్రాసు సెప్టెంబరు 26 (యు ఎన్ ఐ)

మద్రాసు - తిరుపతుల మధ్య పయాణీకుల విమాన సర్వీసును తొలుత నిర్ణయించిన విధంగా అక్టోబర్ 15వ తేదీన ప్రారంభించలేదనీ నవంబర్ 7వ తేదీ నుండి ఈ సర్వీసు ప్రారంభిస్తామని విమానయాన శాఖామంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రకటించారు

దేశంలో ఉన్న విమాన సర్వీసులను నడపాలన్న సంకల్పాన్ని ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ విడిచిపుచ్చుకున్నదని ఇది నష్టదాయకం కాబట్టి విరమించుకోవడం జరిగిందని ఆయన చెప్పారు

రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే భూసంస్కరణల అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ సెప్టెంబర్ 26

భూసంస్కరణల చట్టానికి రాష్ట్రపతి ఆమోదం లభించగానే దానిని అమలు జరుపుతామని ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు నేడు స్పష్టం చేశారు

శాసనాన్ని అమలుపరచడానికి సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించి సిద్ధంగా ఉంచామని ఆయన అన్నారు

ఆసియా దేశీయులను మరింతగా హింసించడానికి ఉగాండా ఎత్తు

మన దేశం సైన్యాలు పంపిస్తున్నదనే ఆరోపణ దురుద్దేశ పూర్వకమైనదని ఖండన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (పి టి ఐ)

ఉగాండాపై యుద్ధానికి భారత యుద్ధ విమానాలను, సేనలను పంపడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఉగాండా సైనిక ప్రభుత్వ ప్రతినిధి చేసిన ఆరోపణ కేవలం అసత్యం మాత్రమేగాక దురుద్దేశంతో చేసిన ఆరోపణకూడాయని భారత ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ పకటించారు

ఉగాండాలో ఇప్పటికే అష్టకష్టాలుపడుతున్న ఆసియావాసులను మరింత హింసించడానికి నెపంగా ఈ ఆరోపణను కల్పించలేదు గదా! అని సందేహం కలుగుతున్నదని అధికారి ప్రతినిధి అన్నారు

దురుద్దేశపూర్వకమైన ఇటువంటి వదంతులు మధ్యలోకి భారత రాష్ట్రపతి పేరు ఈడ్చడం భారత ప్రభుత్వం "తీవ్ర విషయంగా" భావిస్తుందని ఆయన అన్నారు

ఉగాండాలోనిఆసియాదేశీయులను నోళ్లగ్రోడానికి ప్రెసిడెంట్ ఈదీఅమిన్ తొలి ఉత్తర్వు జారీ చేయడానికి చాలా ముందే ఇథియోపియా, టాంజానియా జాంబియా దేశాలలో రాష్ట్రపతి వి వి గిరి పర్యటన కార్యక్రమాలు వివరాలతోసహా నిర్ణయమైనవి

మిగతా దేశాలతోకలిసి, భారత సేనలు కూడా ఉగాండాపై చేయదలచిన యుద్ధాన్ని సమన్వయం చేయడానికి రాష్ట్రపతి గిరి అధికారి పర్యటన మిషతో ఇక్కడికి వచ్చారనీ, భారతదేశానికి చెందిన యుద్ధనౌకలు యుద్ధవిమాన వాహక నౌకలు ఇప్పటికే ఉగాండాదేశగా బయల్దేరి హిందూ మహాసముద్రంలో అతివేగంగా ముందుకు సాగుతున్నాయనీ ఉగాండా సైనిక ప్రభుత్వ ప్రతినిధి రేడియోలో చేసిన ప్రకటన కేవలం కట్టుకథ అనీ దురుద్దేశం అంటగట్టడానికిచేసిన ప్రచారం మాత్రమేనని ఢిల్లీలో అధికార ప్రతినిధి అన్నారు

ఉగాండా, టాంజానియా జాంబియా మధ్య త్వరలో చర్చలు

దారుస్సలామ్, సెప్టెంబర్ 26 (ఎ ఎస్ పి)

కంపాలా దారుస్సలామ్‌మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికై టాంజానియా ఉగాండా జాంబియాల మధ్య త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని టాంజానియా సమాచార మంత్రి నేడు తెలిపారు

ఉగాండా, టాంజానియా సరిహద్దుల నుండి తమ సైన్యాన్ని ఉపసంహరించుకొనడానికి టాంజానియా అంగీకరించినది

ఉగాండాలోని ఆసియా దేశీయులు 400 మంది బ్రిటన్‌కు పయనం

కంపాలా సెప్టెంబర్ 26 (ఎ ఎస్ పి)

ఉగాండాలోకల బ్రిటిష్ ఆసియనుకు ఇప్పటివరకు 18వేల బ్రిటిష్ పౌరులు ఇక్కడ నుండి మాతృదేశానికి 400 మంది మాతృదేశానికి వెళ్ళిపోయారు నవంబర్ 8వ తేదీలోగా 50వేల మంది ఆసియా జాతీయులు ఉగాండానుండి వెళ్ళిపోవలసినదిగా ఉగాండా ప్రభుత్వం కోర్కెపై ఇక్కడి బ్రిటిష్ హైకమిషనర్‌లోని పరమ కార్యదర్శి జార్జ్ హాకిన్స్ నైరోబి మార్గంగా లండన్‌కు బయలుదేరారు

పెట్టుబడిదారులు కుట్ర పన్నినట్టు బెంగాల్ ముఖ్యమంత్రి ఆరోపణ

కలకత్తా సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

కొందరు పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వంలో కొందరిని కొనివేసి తన మంత్రివర్గాన్ని పడగొట్టడానికి కుట్ర పన్నినట్టు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర రే నేడు ఆరోపించారు

"పెట్టుబడిదారులు సాగిస్తున్న ఈ కుట్రలు లాగలేవడం లేదు ఎందుకంటే కాంగ్రెస్ ఎమ్ ఎల్ ఏ లు అమ్ముడుపోయేరకం కాదు కుళ్ళిపాడిపోయేసరకు అంతకంటే కాదు" అని శ్రీ రే ఇక్కడ సెక్రటేరియట్ వద్ద జరిగిన ఒక బహిరంగ సభలో అన్నారు

గత మూడు సంవత్సరాల కాలంలో ఇటువంటి సభ ఎన్నడూ జరగలేదు

తైవాన్ - జపాన్, చైనా ప్రధానుల చర్చలు

పెకింగ్ సెప్టెంబర్ 26 (ఎ.ఎస్ పి)

చైనా ప్రధాని చౌ ఎన్ లై జపాన్ ప్రధాని తకయే తనాకా నేడు కూడా చర్చలు కొనసాగించారు

ఉభయ దేశాలమధ్య తిరిగి సత్సంబంధాలు నెలకొల్పుకొనే విషయంలో "ఇద మిత్థమిన" సమస్యలను వారు చర్చించినట్లు జపాన్ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

ప్రధానమైన తైవాన్ సమస్య నేడు చర్చకు వచ్చినదని ఉపనాయకులు తమ అభిప్రాయాలను నిర్మొగమాటంగా చెప్పుకోడానికి సందేహించారని అనుకుంటున్నారు

ఉగాండా నుండి బ్రిటిష్ దౌత్యప్రతినిధి ఉపసంహరణ

కంపాలా సెప్టెంబర్ 26 (ఎ పి)

ఉగాండా ప్రభుత్వం కోర్కెపై ఇక్కడి బ్రిటిష్ హైకమిషనర్‌లోని పరమ కార్యదర్శి జార్జ్ హాకిన్స్, నైరోబి మార్గంగా లండన్‌కు బయలుదేరారు

హైదరాబాదులో జాతీయ వైజ్ఞానికశాస్త్ర ప్రదర్శనశాల ఏర్పాటుకు సన్నాహాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 26 (పి టి ఐ)

జాతీయ వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనశాలను హైదరాబాదులో ఏర్పాటు చేసారు

శాస్త్రీయ వైజ్ఞానిక రంగాలలో సాధించిన ప్రగతిని గూర్చి సామాన్యులు తెలుసుకునేందుకు వీలు కలిగించడమే ఈ ప్రదర్శనశాల ఏర్పాటు ప్రధాన లక్ష్యం శుద్ధ వైజ్ఞానిక శాస్త్రము, అనువర్తిత వైజ్ఞానిక శాస్త్రము ఈ రెండు విభాగాలను ఈ ప్రదర్శనశాలలో ఏర్పాటు చేసారు

ఈ ప్రదర్శనశాల నిర్వహణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటు చేసారు హైదరాబాద్ సైన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను అభివృద్ధి చేయడం ద్వారా ఈకొత్త ప్రదర్శనశాలను ఏర్పాటు చేసారు

ముఖ్య గమనిక

లేత, లేత కలిగిన ఒకే కొడుకు విధివశము నిలు నీడ కూడ లేని ఎడారులోని, కూరుకుంటుపులు సంచరించే అడవులలోను చిక్కుకుపోతె ఏ కన్నతండ్రి మనసు గిజగిజలాడదు, ఏ కన్నతల్లిహృదయం కరిగి కన్నీరవదు! కుటుంబసమేతంగా చూడవలసిన కరుణామయ గాథ!
మీ మనసుపై చెరగని ముద్రవేసే రంగుల చిత్రం!

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్
పాపం పసివాడు
దర్శకత్వం బి.సి.పి.
బి.సి.చంద్రరావు కథ-మాటలు ఎ పూర్ణచంద్రరావు
వెంకటేశ్ - ఎయిర్ కండిషన్డ్ హైదరాబాద్
చిత్రాణి - సికిందరాబాద్
నవీన్ - వరంగల్
రమేష్ - నిజామాబాద్
అడ్వాన్స్ బుకింగ్
ఇది కుటుంబచిత్రం మీ కుటుంబాన్ని నిరాశపరచదు
వెంకటేశ్ హైదరాబాద్‌లో రోజు ఉ॥ 11.00 నుండి 1-30 వరకు మరల సా॥ 4 నుండి 6 గంటల వరకు చిత్రాణి సికిందరాబాద్‌లో ఆటల సమయములలోను ముందుగా మీ సీట్లు రిజర్వు చేయించుకొనండి.

ఆంధ్ర. తెలంగాణా పి. డబ్ల్యు. డి. అధికారుల ఉమ్మడి జాబితా

కొత్తగా సిద్ధపరచాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (పి టి ఐ, యు ఎన్ ఐ)

సుప్రీంకోర్టు రాజ్యాంగ సంబంధమైన బెంచి రాష్ట్రంలోని ఎగ్జిక్యూటివ్ శాఖ ఉద్యోగుల సీనియారిటి నిర్ణయం విషయంలో వచ్చిన మరికొన్ని అపీళ్లపై నేడు తీర్పు చెప్పినది

శ్రీ డి సత్యనారాయణ తదితర అధికారులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు పై సుప్రీంకోర్టుకు ఈ అపీళ్లు చేసుకున్నారు

నేటి తీర్పులో సుప్రీంకోర్టు గడచిన ఆగస్టులో తాము ఇటువంటివే మరికొన్ని కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలను గురించి ప్రస్తావించి ఆ మాదిరిగానే ఈ ఉద్యోగులందరి ఉమ్మడి సీనియారిటి జాబితాను కొత్తగా సిద్ధపరచవలసినదిగా ఆదేశించినది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడబోతుండగా ఆంధ్ర ఇంజినీర్లకు నియమాలను సడలించి, వెనుకటి తేదీతో ఉద్యోగాలను కాయపరుస్తూ అప్పటి ఆంధ్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నియమాల ప్రకారం సక్రమమేనదేనా అనే విషయాన్ని కూడా భారత ప్రభుత్వమే తేల్చాలని కోర్టు ఆదేశించినది

ఈ విషయంలో హైకోర్టుఇచ్చినతీర్పును కొట్టివేసి కొంతగా అధికారులందరికీ ఉమ్మడి సీనియారిటిని నిర్ణయించాలని ఆదేశించినది ఇదివరకటి కేసులో సుప్రీంకోర్టు ఉమ్మడి జాబితాలో పదవుల సమానస్థాయిని నిర్ణయించడంలో అనుసరించవలసిన సూత్రాలను నిర్ణయించవలసినదిగా భారత ప్రభుత్వాన్ని ఆదేశించినది ఆ సూత్రాలను నిరాటంకంగా అమలుపరచడం అనేది న్యాయంగా ధర్మంగా ఉండేటట్లు చూడాలని తాటిపల్ ప్రభావితులయినవారికి తమ దృక్పథం తెలుపుకునే అవకాశం ఇవ్వాలని కూడా ఆదేశించినది

నేటి తీర్పు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ ఎం. సీక్రి న్యాయమూర్తులు శ్రీయుతులు ఎ ఎన్ రే జి డి పాలేకర్, ఎం. హెచ్. బేగ్‌లు ఇచ్చారు.

ఒరిస్సాకు గోధుమలు రవాణా చేస్తున్న 27 వ్యాగన్లు గలంతు

భువనేశ్వర్ సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

పంజాబ్ హరియానాలనుండి ఒరిస్సాకు ఎనిమిదివందల టన్నుల గోధుమలు రవాణా చేస్తున్న 27 రైలు వ్యాగన్ జాడ తెలియడంలేదని సరఫరామంత్రి శ్రీ నీలమణి రౌతరాయ్ ఒరిస్సా విధాన సభలో చెప్పారు.

రెడ్‌క్రాస్‌సంస్థ పాకిస్తాన్ వైఖరిపై మనదేశం విమర్శ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (పి టి ఐ)

రెడ్ క్రాస్ అంతర్జాతీయ కమిటీ మానవ కారుణ్య సంబంధమైన విధులను నిర్వర్తించే బదులు రాజకీయాలలోకి జారిపోతోందని భారతదేశం హెచ్చరించినది

బంగ్లాదేశ్ యుద్ధంలో జబ్బు పడిన లేక గాయం పడిన 600 నుండి వెయ్యి మంది పాకిస్తాన్ సైనికులను విడుదల చేయమని చేసిన అభ్యర్థనలను భారత ప్రభుత్వం పెడచెవిని పెడుతున్నదని రెడ్ క్రాస్ అంతర్జాతీయ కమిటి ప్రతినిధి అలయన్ మోడెక్స్ చేసిన ప్రకటనను భారతఅధికార ప్రతినిధి ఖండించారు

భారతదేశం ఈ వరకే గాయపడిన జబ్బు పడిన 299 మంది పాక్ యుద్ధ ఖైదీలను విడుదల చేసినదని మరో 123 మందిని విడుదల చేయ నిర్ణయించినదని ఆ ప్రతినిధి వివరించారు

గత డిసెంబర్ యుద్ధంలో పశ్చిమరంగ ఆహుతి తలియకుండాపోయిన 369 మంది భారత సైనికులవివరాలు పాక్ ప్రభుత్వం నుండి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ ఎట్టి సమాచారాన్ని రాబట్టలేకపోయినదని ఆయన తెలిపారు

పాకిస్తాన్ ఇప్పటి వరకు 28 మంది జబ్బు పడిన గాయపడిన భారత యుద్ధ ఖైదీలను మాత్రమే విడుదల చేసినదని వాకిస్తాన్ నిర్బంధంలో ఉన్న 531 మంది భారతీయుల గురించి గత ఏడు నెలల నుండి పలుమారులు అడిగినా పాకిస్తాన్ ఎట్టిసమాచారాన్ని అందజేయలేదని రెడ్ క్రాస్ సంస్థకు కొంత మంది భారతీయ నిర్బంధితులను చూడటానికి పాక్ అధికారులు అనుమతి ఇచ్చారని ఆ ప్రతినిధి తెలిపారు

భారతదేశంలో నిర్బంధంలో పాకిస్తానీలను చూడటానికి రెడ్ క్రాస్ సంస్థకు గత జనవరినుండి ప్రభుత్వంఅవకాశంఇస్తున్నది

పరిస్థితి ఈ విధంగా ఉండగా రెడ్ క్రాస్ సంస్థ తప్పుడు ఆరోపణలు చేసుకుంటూన్నా భారత ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు

బలహీనవర్గాలకు తగిన ప్రాతినిధ్యం

కేంద్ర నాయకులకు విజ్ఞప్తి

చేసినట్లు ఇస్మాయిల్ వెలడి

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (పి టి ఐ)

వార్డు నిర్మాణానికి సంబంధించిన విషయాల గురించి తాను కాంగ్రెస్ అధ్యక్షుడితోను ఇతర కేంద్రనాయకులతోను చర్చలు జరిపినట్లు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు ఇస్మాయిల్ నేడు ఢిల్లీనుండి తిరిగి వచ్చారు

రానున్న వార్డుఎన్నికలలో వివిధస్థాయిలోను కూడా బలహీనవర్గాలకు తగినంత ప్రాతినిధ్యం లభించేలా చూడాలని తాను కేంద్రనాయకులను అభ్యర్థించానని ఆయన చెప్పారు

రాష్ట్రపతి గౌరవార్థం ఇచ్చిన విందుకు చైనా రాయబారి హాజరు

అడ్డిస్ అబాబా సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

రాష్ట్రపతి వి వి గిరి గౌరవార్థం ఇథియోపియా చక్రవర్తి హైలీసెలాసీనిన్న జరిపిన విందుకు చైనా రాయబారి ఉపలెన్‌హాజరయినారు ఆయన ఇతర దేశాల దౌత్య ప్రతినిధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ చాలా సేపు గడిపారు

ఉద్యోగాలలో షెడ్యూలు తెగల ప్రాతినిధ్యంపై మంత్రివర్గ సంఘ సమీక్ష

న్యూఢిల్లీ సెప్టెంబరు 26 (పి టి ఐ)

కేంద్ర మంత్రివర్గంలోని రాజకీయ వ్యవహారాల ఉపసంఘం ఉద్యోగాలలో షెడ్యూలు తరగతులు, వెనుకబడినవర్గాల వారి ప్రాతినిధ్యాన్ని గూర్చి సమీక్షించినది

ఉద్యోగాలలో షెడ్యూలుతెగలు, వెనుకబడిన తరగతులకు కేటాయించిన కోటాల మేరకు పదవులన్నిటిని భర్తీ చేయవలసినదిగా రాష్ట్రాధికారులను హోమ్ మంత్రిత్వశాఖ ఆదేశిస్తుంది.

నిజామాబాదు మరో పాసింజరు ట్రయిన్

హైదరాబాద్, సెప్టెంబర్ 26

సికిందరాబాద్ నిజామాబాద్ పద్నాలుగు నవంబర్ 1వ తేదీ నుండి అదనంగా ఒక పాసింజర్ ట్రయిన్ నడుపుతారు

దక్షిణమధ్య రైల్వే పరిధిలో గల రైలు సంఘాల సమావేశంలో రైల్వే జనరల్ మేనేజర్ పి పి ఎస్ రోల్ నేడీ విషయం వెల్లడించారు

నవంబర్ 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే కొత్త టైమ్‌టేబుల్ గురించి వివరిస్తూ సికింద్రాబాద్ నిజామాబాద్ పాసింజర్ ట్రయిన్ మిగిలిన 25 పేజీలో

తెలుగు, ఇంగ్లీషులలో
ల్యాండ్ సీలింగు చట్టము
(రూల్సు, నోటిఫికేషనులు, వ్యాఖ్యలతోసహా)
పంచాయతీ పుస్తకాలు (రిజిస్టర్డు ఆఫీసు)
హైకోర్టు ఎదురుగా - హైదరాబాదు. 2

పది ఎకరముల భూమిగల ప్రతి కుటుంబమునకు, గ్రామాధికారుల కందరకు ఈ గ్రంథము తక్షణావసరము. మీ ఆస్తులను సంరక్షించుకొనుటకు ఈ గ్రంథము మిక్కిలిగా తోడ్పడును. ఫోన్: 52870

(R-6222 & 6223)

పంచాంగం

బుధవారం, సెప్టెంబర్ 27

శ్రీ నిజ్ఞ శాంధమాన పరీధావినామ సంవత్సర దక్షిణాయన భాద్రపద కృష్ణ పంచమి సాయం॥ గం॥ 6-10నిం॥ వరకు తదుపరి షష్ఠి కృత్తిక సాయం॥ గం॥ 4-29 నిం॥ వరకు తర్వాత రోహిణి వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం॥ 5-32 నిం॥ నుండి ఉదయం గం॥ 7-00 నిం॥ వరకు

ఉదయ మధ్యాహ్న సమయములు కొత్త వ్యాపారముల పారంభమునకు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్థిరాస్తులేషనకూ, కీడారంగ సంబంధ విషయములకూ గృహప్రవేశతియందు మార్పులకూ, బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము

సాయంకాలము వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత నాటక చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్థిరాస్తులేషనకూ, జహిరంగ సభలకూ, శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు యథాతథముగా నుండును నూనెలు, నూనెగింజలు, ప్రతి జనవరాల స్టాకులు పెర్గ ధర హెచ్చును

ఆంధ్రభూమి

బుధవారం, 27 సెప్టెంబర్ 1972

అంతులేని సమాలోచనలు

వచ్చే సోమవారంనాడు, కాంగ్రెస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీలో పార్టీ అగ్రనాయకులతో సమాలోచనలు జరపడానికి పెద్దలు నిశ్చయించారు — రెండు వారాలక్రితం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై, నేటి ద్రవ్యోల్బణం, అధిక ధరల సమయంలో బడుగు వర్గాలను ఆదుకొనడానికి కొన్ని పద్ధతులు సూచించింది;" వాటిని అనుసరించి, కాలహరణం లేకుండా సూత్ర పథకాలను అమలుచేసే కథా కమామీషులను అందరూ మళ్ళీ కలిసి కూర్చుని సమీక్షిస్తారట:- కాస్త్యం ఉండరాదని తీర్మానించుకున్నారుగనుక సమావేశాలమీద సమావేశాలు జరుపుతున్నారు:- రేషనింగు ఏవిధంగా ప్రవేశపెడితే బాగుంటుందో, పంపిణీ విధానాన్ని ఏ తీరులో తీర్చి దిద్దాలో. కరువు బాధితులకు సహాయ కార్యక్రమాలను ఎలా నిర్వహించాలో యిత్యాది మనవిషయాలు చర్చకు వస్తాయట;- అగ్రనాయకులతో ముచ్చటించిన కరుణాత ముఖ్యమంత్రులందరూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌గారిని కలుసుకుని, ఆలోచనలు కలబోసుకుంటారు

ఒక "రౌండు" అంతటితో ముగుస్తుంది;- తదుపరి వచ్చే నెల 4వ తేదీన వర్కింగ్ కమిటీ సమావేశమై, నేటి జాతీయార్థిక స్థితిగతులను వివరంగా పరిశీలిస్తుంది:- శ్రీ సి సుబ్రహ్మణ్యం, శ్రీ ద్వారకా ప్రసాద్ ధార్, వేర్వేరుగా రెండు నమీజా "పత్రాలను తయారు చేస్తారు:- వాటి నాధారం చేసుకుని చర్చలు కొనసాగుతాయి:- తర్జన భర్జనలనుండి ఉద్భవించే "నవనీతాన్ని" భద్రంగా మూటగట్టి, ఏ ఐ సి సి. సమావేశానికి నివేదిస్తారు:- అక్కడ మళ్లీ సుదీర్ఘ చర్చలు

ఇన్ని విశిత పరిశోధనలకు లోనయే విషయాలెన్నో లేవు:- ఒకేఅంశాన్ని రాపాడిస్తున్నారు-నేటి జాతీయార్థిక పరిస్థితి;- దాని వ్యవహారం ఇప్పటికి పాలకవర్గానికి అంతుబట్టినట్లు లేదు- దాని తలాతోకా బోధపడక కొట్టుమిట్టాడుతున్నారు:- వారికి చెట్లు విడి విడిగా కనబడుతున్నాయిగాని, అన్నీ కలిసిన "అరణ్యం" ఎటువంటిదో యింకా అర్థంకాలేదు:- ఒకొక్క చెట్టునూ ఢీకొంటూ ఎటో పయనిస్తున్నారు

కేంద్రంలో కార్మిక శాఖ మంత్రి శ్రీ ఖాడిల్కర్ మొన్న పూనాలో మాటాడుతూ కార్మికుల నుద్దేశించి కొన్ని సుభాషితాలు పల్లించారు;- సమాజంలోని బలహీనవర్గాలను ఆదుకోవడానికి ప్రభుత్వం"త్వరలో" "ధరలూ-వేతనాలూ-ఆదాయాలూ".మూడింటినీ అనుసంధించే పాలసీ విధానాన్ని అమలు చేస్తుందన్నారు:- తద్వారా బలహీనవర్గాల అసంతృప్తిని, తుడిచివేయడానికి ప్రయత్నిస్తారట

అందువలనా- కార్మికులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి జాతీయార్థికరంగ పునర్నిర్మాణ కృషిలో ప్రభుత్వానికి తోడ్పడాలన్నారు:- "నమ్మెలూ, డిమాండులూ" మన సత్వానికి స్వస్తి చెప్పాలన్నారు:- ఒక వేళ కార్మికవర్గాలు మొరాయిస్తే, యిప్పటికంటె "నిక్కచ్చి"గా ఉండే పారిశ్రామిక శాసనాలను ప్రయోగిస్తారట:- ఒకే గాడిలో గిరగిరా తిరిగే పాత భావాలనూ ప్రవర్తనా ధోరణులనూ, విడిచిపెట్టి, నేటి జాతీయావసరాలకు అనుగుణమైన దృక్పథాన్ని ప్రదర్శించాలన్నారు:- నిజమే, దేశంలో అన్ని రంగాలలోనూ "కృషి" పట్ల అరుచి పెరిగింది:- కార్మిక వర్గంలో నిర్లిప్తత హెచ్చింది:- ఐతే, దానికి బాధ్యులెవరు:- ఎటువంటి వికృత విధానాలు అలాంటి పరిణామానికి దారితీశాయి:- ఆవిషయాన్ని తరచి చూడాలి;- పాతభావాలనూ అలవాటులనూ, కార్మికవర్గమే కాదు అన్ని వర్గాలవారూ-పాలకవర్గంతోసహా-విడనాడాలి - ఒకే ఒక వర్గాన్ని విడిగా మరమ్మతు చెయ్యడం అసాధ్యం:- గొలుసులో అన్ని ముక్కల్ని సరిచెయ్యాలి:- ఆవిషయం ఆటుంచితే, శ్రీ ఖాడిల్కర్‌గారు జాతీయార్థికరంగంలో దిగజారుడు గురించి హెచ్చరిస్తున్నారని స్పష్టమవుతున్నది

అనావృష్టి:- కరువు: పారిశ్రామికోత్పత్తి తగ్గుదల:- దేశంలోని బహుళ ప్రాంతాలలో స్తంభించిపోయిన వ్యవసాయం:- తిన దానికి తిండి, చెయ్యడానికి పని, రెండూ లేని లక్షలాది గ్రామీణ ప్రజలు:- సర్వత్రా పెరుగుతున్న నిరుద్యోగం;- దేశమంతటా విద్యుచ్ఛక్తి కొరత;- భారీయెత్తున అవసరమైన కరువు బాధితుల సహాయ కార్యక్రమాలు:- ఎటుచూసినా అసంతృప్తి:- ఇంత దీనత్వం మధ్య కన్నులు మిరుమిటు గొలిపే భోగభాగ్య విలాస జీవితం- విలాస వస్తువుల సమృద్ధి ఉత్పత్తి

వైపరీత్యం దాపురించినా. "ఆందోళన పడవలసిన అవసరం మాత్రమూ లేదు"- అంటారు పాలకులు - అన్నీ త్వరలోనే సర్దుకుంటాయని అభయమిస్తున్నారు:- నిజమే, అధైర్యం పనికిరాదు:- నిరాశ హానికరం:- కొంచెం గడ్డురోజులు వచ్చినా, సమస్యల్ని ఎదుర్కొంటూ ముందుకు సాగాలిగాని పరస్పర విమర్శలతో కాలక్షేపం చెయ్యడం తగనివని:- ఐతే, పాలకవర్గంవారిలో దక్షత, రాజ్యతంత్ర నైపుణ్యం, స్ఫుటంగా కనిపించాలిగాని వారు కూడా అయోమయంలో యీదులాడితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారు:- ప్రజాగ్రహానికి గురి అవుతారుకూడా.- పాలకులకు మానసికంగా అలసట వచ్చేసిందనీ, ఏం చెయ్యాలో తోచక, సమస్యల్ని పరిష్కరించే శక్తి అభిలాషా రెండూ కోల్పోయి కకావికలతో కాలక్షేపంచేస్తున్నారనీ క్రమంగా రుజువవుతూంటే ప్రజలలో ఉత్సాహం కొడిగట్టిపోతుంది:- గాడిలో తిరిగే ఆలోచనలకూ, అలవాట్లకూ స్వస్తి చెప్పాలని కార్మికవర్గానికి సలహాయిచ్చిన ఖాడిల్కర్‌గారు కాంగ్రెస్‌పార్టీకూడా పురాణవ్యసనాలనే అనుసరిస్తున్నదని అంగీకరిస్తే బాగుంటుంది:-దేశవ్యాప్తంగా రేషన్‌దుకాణాలు నెలకొల్పడానికీ కరువుబాధితులకు సహాయకార్యక్రమాలను నిర్వహించడానికి, వారానికి పదిసార్లు ముఖ్యులందరూ ఢిల్లీ పరిగెత్తడం దేనికి?- సహాయకార్యక్రమాలనేనరికి వారికి రోడ్లు వేయించడం, తూములు కట్టించడం, రాళ్ళు పగలగొట్టించడం- అలాంటివే స్ఫురిసాయి,- వేసిన రోడ్లు ఎవరికీ కనబడవు.-తూములు అదృశ్యమవుతాయి - పాత రోడే మళ్లీ కొత్తగా వేసినట్లు ప్రభుత్వసిబ్బంది లెక్కలు వ్రాస్తారు - జరగని పనులు జరిగినట్లు రికార్డులుంటాయి,- కంట్రాక్టర్ల జేబులూ ప్రభుత్వోద్యోగుల జేబులూ నిండుతాయి, అభాగ్యుల స్థితి యథాతథం.- సంహాన్ని వేధించే పాలనాయంత్రాంగమూ, రాజకీయరంగంలో అవినీతి,: ఆ రెండింటివల్లనే జాతీయార్థికరంగం శిథిలమైంది - ఉద్ధరించే కార్యక్రమాలను మళ్లీ వాళ్లే నిర్వహిస్తున్నారు,- ప్రజల్ని మభ్యపెట్టడానికి మాత్రం ఎడతెగని సమాలోచనలు గంభీరంగా జరుగుతూంటాయి.

యూరప్ ఉప్పుడి మార్కెటులో చేరరాదని నార్వే ప్రజల నిర్ణయం

రిఫరెండం ఫలితాలను పురస్కరించుకొని మంత్రివర్గం రాజీనామాచేయగలరని ప్రధానిప్రకటన

ఓస్లో సెప్టెంబర్ 26 (ఎ పి)

యూరప్‌రాజ్యాల ఉమ్మడిమార్కెట్‌లో చేరాలా కూడదా అన్న సమస్యపై నేడు నార్వే ప్రజలు జనాభ్యాసేకరణ ద్వారా చేరరాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది

ప్రభుత్వ అభిప్రాయానికి ప్రజల నిర్ణయం విన్నంగా ఉన్నదృష్ట్యా తన మంత్రివర్గ సహచరులతోసహా తాను పదవికి రాజీనామా చేయదలిచినట్లు నార్వే ప్రధాన మంత్రి బ్రెగ్వే ట్రాటలీ నేడు పోలింగ్ కేంద్రంలోనే ప్రకటించారు

రెండు రోజులు జరిగిన పోలింగ్‌లో ఉమ్మడి మార్కెటులో చేరాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా 46 పాయింట్ నాలుగు శాతం వోట్లు రాగా ప్రతికూలంగా 53 పాయింట్ 6 శాతం వోట్లు వచ్చాయి

వచ్చే జనవరిలో బ్రిటన్ ఐర్లాండ్ డెన్మార్కులతో ఉమ్మడి మార్కెటులో చేరాలన్న ప్రతిపాదన మీగ పొడంతో నార్వే ప్రధాని తన పదవికి రాజీనామా సమర్పించవలసిన పరిస్థితి ఏర్పడింది

62 సంవత్సరాల వయస్సుగల ట్రాటలీ పెరివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన పదవుల్ని రాజీనామా చేసుందని ప్రకటించారు

పదవుల్ని రాజీనామా తరువాతఏర్పడే రాజకీయ పరిణామాలగురించి తానేమీచెప్పలేనని భవిష్యత్తును పార్లమెంటే నిర్ణయించవలసి ఉంటుందని అయన అన్నారు

మైనారిటీ లేబర్ డెమోక్రాటిక్ ప్రభుత్వ నాయకుడు ట్రాటలీ 18 నెలల కిందట అధికారంలోకి రావడానికి ఈ ఉమ్మడి మార్కెటు సమస్యే దోహదం చేసింది

మహబూబ్ కళాశాల హైస్కూలు విద్యార్థులపై పోలీస్ లాఠీచార్జి

(ఆంధ్రభూమి వతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 26

సికిందరాబాదులోని మహబూబ్ కళాశాల హైస్కూలు ఆవరణలో నేడు ఉదయము రిజర్వు పోలీసులు ప్రవేశించి లాఠీ ఛార్జి చేయడంతో పలువురు విద్యార్థులు గాయపడినారు

పోలీసులు బాలా అమానవీయంగా ప్రవరించారని తరగతి గదులలోకి ప్రవేశించి పాఠశాల మాధ్యమిక తరగతుల విద్యార్థులను సహితం కొట్టారని పాఠశాల అధికారులు తెలిపారు

పోలీసులపై విద్యార్థులు విరక్షణా రహితంగా రాళ్ళు దుర్వారని, పోలీసులు పలుమారులు హెచ్చరించినా ప్రయోజనం లేక పోవడంతో పాఠశాల ఆవరణలోకి తొరబడి విద్యార్థులను చెదరగొట్ట వలసివచ్చిన దని పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి

కాసేపు సద్దుమణిగాక కృష్ణారావు పాండవన్యాయం మాజీ కౌన్సిలర్ ఎం బి కుమార్, పోలీస్ అసిస్టెంటు కమిషనరు ఈ సంఘటన అనంతరం పాఠశాలను దర్శించారు

బస్సుచార్జీల హెచ్చింపు వ్యతిరేకోద్యమ విరమణకు వ్యతిరేకత

(ఆంధ్రభూమి వతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26

బస్సుచార్జీల హెచ్చింపు పట్ల నిరసనగా ఉద్యమాన్ని కొనసాగించాలని వివిధ హాస్టళ్లలో నేడు సమావేశమైన విద్యార్థులు నిర్ణయించారు తెలంగాణా జూనియర్ కాలేజీల విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ విష్ణువర్ధనరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు

రవాణాశాఖ మంత్రితో ఎవరో కొందరు విద్యార్థులు కలసి మాట్లాడినంత మాత్రాన ఒరిగిందేమీ లేదని విద్యార్థులకు మాతం ఎవో కొన్ని రాయితీలు సంపాదించితే సరిపోదనీ ఈ ఉద్యమం లక్ష్యం అదికాదనీ, యావత్ ప్రజానీకం పయోజనాల సంరక్షణే ఈఉద్యమ లక్ష్యమని హెచ్చించిన మేరకుబస్సుచార్జీలను ఉపసంహరించేవరకు ఈ ఉద్యమం కొనసాగి తీరుతుందనీ, ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో వివరించారు

28వ తేదీ గురువారం సాయంత్రం ఐదు గంటలకు మొజమ్‌జాహీ మార్కెట్ సమీపంలో అలీజా టేకిలో జరిగే సమావేశంలో అందరు విద్యార్థి సంఘాలు పాల్గొని ఉద్యమాన్ని ద్విగుణీకృతం చేయడానికి అవసరమైన కార్యక్రమాన్ని నిరయించాలని శ్రీ విష్ణువర్ధనరెడ్డి విజ్ఞప్తి చేశారు

జనసంచారం నిష్క్రమణ

బార్డినార్ వద్ద బస్సులకు అడ్డంగా తిష్టవేసుకొని ఈబస్సులను ముందుకు పోగనివ్వకుండా విశెలింగ్ చేసిన 24 మంది జనసంఘ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసినప్పటికి జనసంఘం నేడు సాయంత్రం జారీ చేసిన ప్రకటన ప్రకారం బస్సుచార్జీలకు వ్యతిరేకంగా తాము పాగిస్తున్న ఈ ఉద్యమాన్ని వెంటనే విరమిస్తున్నట్లు తెలియజేశారు రవాణా శాఖ మంత్రి నిన్న ఇచ్చిన హామీని పురస్కరించుకొని తామీ ఉద్యమాన్ని నిలుపుదల చేస్తున్నట్లు జనసంఘ నాయకత్వం ప్రకటించింది

నేడే సినీగోయర్స్ 1971 చలనచిత్ర అవార్డుల ప్రదానం

(ఆంధ్రభూమి వతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 26

ఆంధ్ర వదేశ్ సినీగోయర్స్ అసోసియేషన్‌వారి 1971 సంవత్సరపు చలనచిత్రాల అవార్డుల ప్రదానోత్సవం రేపురా అ 8 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలోని టాగోర్ ఆడిటోరియమ్‌లో జరుగుతుంది ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అవార్డులను అందజేస్తారు సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ ఎ మదన్‌మోహన్ అధ్యక్షత వహిస్తారు

ఈ సభలో పిబి రాజేంద్ర ప్రసాద్ అక్కినేని నాగేశ్వరరావు జానకి కొలన్ బాబు నిత్యనారాయణ చంద్రశేఖర్ రాజ బాబు రమాప్రభ ఘంటసాల మహాదేవన్ యస్ వెంకటరత్నం, మేకప్ చౌదరి పాల్గొంటున్నారు శ్రీ జగ్గయ్య మరియు అ జయ్య, నిజాకరరెడ్డి ప్రసంగిస్తారు కళాకారులు తగు విధంగా సమాధానమివ్వడం తర్వాత వినోద కార్యక్రమం ఉంటుంది

నిజామాబాద్ రోటరాక్ట్ క్లబ్

నిజామాబాద్ సెప్టెంబర్ 26

రోటరాక్ట్ గవర్నర్ శ్రీ అరుణాచలం రమణజయంతి రాత్రను పురస్కరించుకొని స్థానిక టౌనుహాలులో ఇటీవల బహిరంగ సభ జరిగినది నిజామాబాదు రోటరాక్ట్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎన్ శంకర్ సభకు అధ్యక్షత వహించారు రోటరాక్ట్ చైర్మన్ శ్రీ ఆర్ నరసింహారావు నేటిసమాజానికి సేవా సంస్థల అవసరాన్ని గూర్చి మాట్లాడారు

మరుసటిరోజు ముఖ్య అతిథిని సభకు పరిచయము చేసారు శ్రీ అరుణాచలరమణ జయంతి తన ఉపన్యాసములో వివిధ రోటరాక్ట్‌క్లబ్ కార్యక్రమాలను సేవా విధానాలను వివరించారు

సెక్రటరీ శ్రీ కె విఠల్ తన నివేదికలో నిజామాబాదు క్లబ్ పథకాలను విపులీకరించారు

వ్యాసరచన పోటీలలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ జయంతి బహుమతులు రోలింగ్ షీల్డులు బహూకరించారు

యూరప్‌కు వెళుతూ అమెరికా యుద్ధఖైదీలు పెకింగ్ చేరిక

పెకింగ్ సెప్టెంబర్ 26 (ఎ పి)

ఉత్తరవియత్నాం విడుదలచేసినముగ్గురు అమెరికన్ యుద్ధఖైదీలు నేడు పెకింగ్ చేరుకున్నారు వీరు యూరప్‌కు వెళుతున్నట్లు తెలిసింది

వారు హానోయ్‌నుండి ఒక చార్టర్ విమానంలో ఇక్కడికిచేరుకున్నారు పొరుగునులలో ఉన్న వీరు పెకింగ్‌లో దిగగానే వెంటనే విమానయాన సిబ్బంది వారినిఒకకారులో విమానాశ్రయంనుండి పెకింగ్ నగరంలోనికి తీసుకువెళ్లారు

విమానాశ్రయంలో ఈ టీవీలను చూడటానికి వచ్చిన వతికారిలేకరులను వారితో మాట్లాడనివ్వలేదు అయితే టీవీలు మిస్సు ఎక్కేటప్పుడు వారితో అడపాదడపా మాట్లాడారు

వీరికి పేర్లు లెఫ్టినెంట్ గారేటి, లిప్టినెంట్ నారిస్‌బార్లెస్ ఎయిర్‌ఫోర్స్ మేజర్ ఎడ్వర్డ్ ఇలియాస్, విమానం దిగివచ్చుటంటే వారు మిగతా వయోజీకులవలెనే మామూలుగా అగుపించారు

విమానం దిగిన తరువాతవారిని పత్రికా విలేకరులనుండి దూరంచేసి విచిత్రమామూలు దారినిబాట పేరే మార్గంలో బస్సువద్దకు తీసికొనిపోయారు

రాయలసీమ జిల్లాలలో శాశ్వతంగా కరవు నివారణకు పథకం

అనంతపురం, సెప్టెంబరు 26 యుఎన్ఐ)

రాయలసీమ ప్రాంతంలో నిరంతరం కరవుకు గురి అవుతుండే అనంతపురం, కడప కర్నూలు జిల్లాలలో దుర్భిక్షాన్ని శాశ్వతంగా నివారించడానికి 11 కోట రూపాయలు ఖర్చుయ్యే ఒక బృహత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది

రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి శ్రీ మున్నస్వామి మొన్న గూటీలో జరిగిన ఒక సమావేశంలో మాటాడుతూ పలికించారు

దేవాదాయశాఖ మంత్రి శ్రీ మూర్తి రాజు మాట్లాడుతూ కరవు పీడిత గామాలలో వంపిణీకోసం 28 వేల టన్నుల బియ్యాన్ని సిద్ధంచేస్తున్నట్లు వెల్లడించారు

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్	...	శభాష్ పాపన్న
వినాలయ	...	పండంటబాపురం
పరమేశ్వరి	...	మూవవురు-దాపవురు
పూర్ణ	...	ఇన్స్పెక్టర్ భార్య
సరస్వతి	...	గండికోట రహస్యం
లక్ష్మి	...	శభాష్‌పేలి
విజయమహల్	...	పియా కావుర్
కృష్ణ	..	శ్రీసత్యనారాయణ మహాత్మ్యం
నవరంగ్	...	మనసు మాంగల్యం
రాజేశ్వరి	...	గుడిగంటలు
జగదాంబ	...	జేజమాన్
మనోరమ	...	జవాని దివాని
వజాత్	...	అబ్బాయిగారు-అమ్మాయిగారు
రామకృష్ణ	...	వింతదంపతులు

రాష్ట్రంలో ఖనిజసంపద కోసం అన్వేషణ

(ఆంధ్రభూమి వతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 26

వరమాన సంవత్సరంలో అనంతపురం జిల్లాలో వజ్రాలు, బంగారం ఖనిజాలకోసం భూగర్భ సర్వేక్షణ నిజ్పింది అన్వేషణ సాగినుంది

గనులు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ మదన్‌మోహన్ వతికా గోష్ఠిలో మాట్లాడుతూ రాష్ట్ర భూగర్భ సర్వేక్షణ మండలి నిన్న ఆమోదించిన కార్యక్రమాలలో ఇది ఒకటని చెప్పారు

గుంటూరుజిల్లాలో మన్నపు రాళ్ళ కోసమూ విశాఖపట్టణంజిల్లా చింతపల్లి వద్ద బాక్సైట్ కోసమూ అమ్మం పశ్చిమ గోదావరి విశాఖ జిల్లాలో గ్రాఫైట్ కోసమూ, శ్రీకాకుళంజిల్లా సాలూరుప్రాంతాన్ని ప్రాంతంలో మాంగనీస్ కోసమూ విశాఖపట్టణంజిల్లాలో ఇల్మనైట్ ఇనుము, టిటానియమ్, అస్బెస్టస్ ఉండే ఒకరకం ఇసుక కోసమూ, కోసాలజిల్లా క్వార్ట్జైటు కోసమూ అన్వేషణ సాగిస్తారు రాయలసీమ జిల్లాలో ఖనిజ సంపదకోసం అన్వేషణలను తీవ్రతరం చేస్తారు కర్నూలు జిల్లాలో అస్బెస్టాస్ కోసమూ, కర్నూలు అనంతపురంజిల్లాలో పచ్చరాయికోసమూ అన్వేషణ జరుగుతుందని మంత్రి వివరించి చెప్పారు

గుంటూరు, ఒంగోలు కడప కర్నూలు జిల్లాలలో రాగి, తుత్తునాగం, సీసం ఖనిజాలకోసం అదిలాబాద్, ఖమ్మం కరీంనగర్ వరంగల్ నలగొండ అనంతపురం కడప కర్నూలు జిల్లాలలో మోలిబడీనం కోసమూ సర్వే జరుపవలసినదిగా భూగర్భ సర్వేక్షణ శాఖను కోరామని, యీ కార్యక్రమాలకు 90 లక్షలు కర్చు కాగలదని శ్రీ మదన్‌మోహన్ చెప్పారు

సంగారెడ్డిలో రేపు సైన్సు ప్రదర్శన

సంగారెడ్డి సెప్టెంబర్ 26

సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈనెల 28 నుండి 30 వరకు ఏర్పాటయ్యే సైన్సు ప్రదర్శనకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ కె ప్రభాకరరెడ్డి పారంభోత్సవం చేసారు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ మదన్‌మోహన్ అధ్యక్షత వహిస్తారు

ఈసందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ఉపన్యాసాలు సినిమా ప్రదర్శనలు జరుగుతాయి

ఈనెల 29న స్త్రీలకు మాత్రమే ప్రవేశము కల్పిస్తారు

వచ్చేనెల 10వ తేదీన పశ్చిమ జర్మనీ మంత్రి చైనా పయనం

బాన్ సెప్టెంబర్ 26 (యు పి ఐ)

పశ్చిమ జర్మనీ చైనా మధ్య దౌత్య సంబంధాల ఏర్పాటు దిశగా కుదుర్చుకునే ఒప్పందంపై సంతకాలుచేసే నిమిత్తం వచ్చే 10వ తేదీన తాను పెకింగ్ వెళుతున్నట్లు విదేశాంగ మంత్రి వాల్ తెలిపారు

యూరప్ ఉప్పుడి మార్కెటులో చేరరాదని నార్వే ప్రజల నిర్ణయం

(పేజీ 2 తరువాయి)

ఈ ఉద్యమం కొనసాగి తీరుతుందని, ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో వివరించారు

28వ తేదీ గురువారం సాయంత్రం ఐదు గంటలకు మొజమ్‌జాహీ మార్కెట్ సమీపంలో అలీజా టేకిలో జరిగే సమావేశంలో అందరు విద్యార్థి సంఘాలు పాల్గొని ఉద్యమాన్ని ద్విగుణీకృతం చేయడానికి అవసరమైన కార్యక్రమాన్ని నిరయించాలని శ్రీ విష్ణువర్ధనరెడ్డి విజ్ఞప్తి చేశారు

జనసంచారం నిష్క్రమణ

బార్డినార్ వద్ద బస్సులకు అడ్డంగా తిష్టవేసుకొని ఈబస్సులను ముందుకు పోగనివ్వకుండా విశెలింగ్ చేసిన 24 మంది జనసంఘ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసినప్పటికి జనసంఘం నేడు సాయంత్రం జారీ చేసిన ప్రకటన ప్రకారం బస్సుచార్జీలకు వ్యతిరేకంగా తాము పాగిస్తున్న ఈ ఉద్యమాన్ని వెంటనే విరమిస్తున్నట్లు తెలియజేశారు రవాణా శాఖ మంత్రి నిన్న ఇచ్చిన హామీని పురస్కరించుకొని తామీ ఉద్యమాన్ని నిలుపుదల చేస్తున్నట్లు జనసంఘ నాయకత్వం ప్రకటించింది

కంటోన్మెంట్‌లో అనుమతి లేకుండా వేసిన గుడిసెలు పెరికివేయాలని నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

సికిందరాబాద్, సెప్టెంబర్ 26

కంటోన్మెంట్ ప్రాంతంలో అనుమతి లేకుండా వేసుకున్న గుడిసెలను పీకివేయాలని కంటోన్మెంట్ బోర్డు నేడు తీర్మానించినది

బ్రిగేడియర్ ఎం కె బాలచంద్రన్ అధ్యక్షతన సమావేశమైన కంటోన్మెంట్ బోర్డు యీ సమస్యనుగూర్చి సుదీర్ఘంగా చర్చించినది ఈ ప్రాంతాలలో అనుమతి లేకుండా గుడిసెలు వేసుకొని ఉండాలని మొదలుగా ప్రయత్నించేవారికి నీటి సరఫరా నిలిపివేయాలనికూడా నిర్ణయించారు శ్రీ ఎ ఎస్ అంజయ్య మినహా మిగిలిన సభ్యులందరూ తీర్మానాన్ని బలపరిచారు

బాలంరాయి రసూల్‌పుర గన్‌బజార్ ప్రాంతాలలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలు పెద్ద పెద్ద అద్దెలు ఇచ్చుకోలేరని అందువల్ల వారిని ఆ గుడిసెలలో ఉండనివ్వాలని శ్రీ అంజయ్య వాదించారు

మరో పాసింజర్ రైలు

(1వ పేజీ తరువాయి)

బొంబాయి ఫకోరియా టెర్మినస్ స్టేషన్‌లో మధ్యాహ్నం 1-45 గంటలకే చేరే ఏర్పాటు చేసినట్లు ఆయన గుంటూరు-హుబ్లీ పాసింజరును ఎక్స్‌ప్రెస్‌గా మార్చమన్నట్లు ఆయన తెలియజేసారు

రైళ్ళలో ఎక్కువమంది ప్రయాణంచేసే ఉట్టు ఆకర్షణలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ కాలి తెలియజేసారు

ఆంధ్ర వదేశ్, ఒరిసా మహారాష్ట్రలలో కరవుపరిస్థితి కారణంగా అదనంగా 1లక్షల టన్నుల సరకు రవాణాకావలసి ఉన్నదని రైల్వే నిర్ణయించుకున్న ఆ లక్ష్యం నెరవేరేటట్టుందని తాలి యజ్ఞ ఈ లక్ష్యాన్ని పొందేటందుకు తోడ్పడేలాగా అయిన వ్యాపార వర్గాలకు విజ్ఞప్తి చేసారు వ్యాగన్లను వీలైనంత వెంటవెంటనే సరఫరా చేయగలమని ఆ యన సహామీ ఇచ్చారు

ఈ యేడాది 101కోట 14లక్షల రూపాయల మేరకు దక్షిణమధ్యరైల్వే సంపాదించగలదని అందరూ వేసినట్లు ఆ యన తెలిపారు

పటౌడి స్మారక క్రికెట్ పోటీల్లో "హైదరాబాద్ బ్లూస్" ఫైనల్స్ చేరిక

భోపాల్ సెప్టెంబరు 26 (పిటిఐ)

పటౌడి సంస్థాన స్మారక క్రికెట్ పోటీలలో హైదరాబాద్ బ్లూస్ జట్టు పటౌడి సంస్థాన్ జట్టు నేడు ఫైనల్స్‌లో ప్రవేశించారు

సెమిఫైనల్స్‌లో పటౌడి ఎలెవన్ జట్టు ఇండోర్‌కు చెందిన మహారాజా యశ్వంతరావు క్రికెట్ క్లబ్ జట్టును 8 వికెట్ లేతో ఓడించారు

హైదరాబాద్ బ్లూస్ జట్టు అలిగఢ్ ముస్లిం యూనివర్సిటీ జట్టును ఓడించారు రేపు ఫైనల్స్ ప్రారంభమవుతాయి

పోలీస్ క్రీడోత్సవాల ముగింపు

(ఆంధ్రభూమి వతినిధి)

హైదరాబాదు సెప్టెంబర్ 26

తిరుపతిలో జరిగే అఖిల భారత పోలీస్ క్రీడోత్సవాలలో ఆంధ్రవదేశ్ పోలీస్ రాష్ట్రానికి ట్రాఫీని తేగలదన్న విశ్వాసాన్ని వదుత్వి ప్రధాన కార్యదర్శి పి శేషారావు వ్యక్తం చేశారు

అంబర్ పేటలోని సెంట్రల్ పోలీస్ లైన్స్‌వద్ద జరిగిన రాష్ట్ర పోలీస్ 14వ క్రీడోత్సవాల ముగింపు సమావేశంలో అయిన ప్రసంగించారు తొలుత పోలీస్ ఇనస్పెక్టర్ జనరల్ బి ఎవ కల్యాణరావు అహ్వానితులకు స్వాగతం చెప్పారు

కబడ్డీ సెమీఫైనల్స్‌లో ఢిల్లీపై ఆంధ్ర గెలుపు

పాటియాలా సెప్టెంబర్ 26 (పిటిఐ)

సప్తమ అఖిల భారత జాతీ-ఉపాంత పోటీలలో మహారాష్ట్ర ఆంధ్ర వదేశ్‌జట్లు నేడు ఫైనల్స్‌లో ప్రవేశించాయి

సెమి ఫైనల్స్‌లో మహారాష్ట్రజట్టు మధ్య వదేశ్‌ను ఆంధ్రవదేశ్‌జట్టు ఢిల్లీని ఓడించాయి

జనవాక్యం

గిద్దలూరులో సహాయ కార్యక్రమాలు చేపట్టాలి

ఆర్యా,

గిద్దలూరు వజాయతీ సమితి ప్రజాశము తలలో చిట్టచివరవయున్న ప్రాంతమునకు దాదాపు 663 5 చదరపుమైళ్ళ విస్తీర్ణములో 101800 జనాభా కలిగియున్నది ఈ సమితి 106 చిన్నతరహా జలాధారములతో వ్యవసాయావసరమగు 2157 బావులతో ఒప్పియున్నది ఇందుగల జలాధారములు కేవలము వర్షము పైనవే ఆధారపడియున్నందున మున్ముందుగ పొసికొన్న పరిణామాలు ఒక నెల్లంతేమే యెండిపోయి వ్యవసాయమున కుపకరించు పంటలలో నీరులేక బావుల కింద పొగు చేయుచున్న తూములుకూడ నీడుపడిపోయినవి పెనకరి వర్షములపై ఆధారపడి వేసిన, పజ్జకొన్ని కొర్ర, వేరుసెనగ మొదలగు కూరు ఎండపడిమికి గర్భములు కరగిపోయి కేవలము పక్క గాసిమునకు గంపలలో కోసికొని వచ్చుటకు మాత్రమే పీలుచున్నది ఈ ప్రాంతమున 140 ఎకరములు వి సిన్నముగల చిని తోటలున్నవి ఇందుగల బావులు సెకము వర్షములు లేక పోవుటచే మూడేవత నిరలంబృతమైనది ఈ సమితియందు 188000 పశు సంపదయున్నది ఈ సంపదలో బాలాగాము ఆరణ్యములలో న



150 సంవత్సరాలు!

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా? లేక పోతే బాలా అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించండి బలహీనతకు నిరాశ బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును 150 సంవత్సరాల నుండి వైద్యమనేది వారిఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు ఆయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్త శక్తిని బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్స గోప్యముగా ఉంచబడును మందులు యింటాలతో చికిత్స చేయబడును వెంటనే గుణమిచ్చును సంప్రదించు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 5-00 నుంచి 8-00 వరకు

ఫోన్ నెంబర్ 3న401

మోడరన్ క్లినిక్

వెంకటేశ టాకీసువద్ద వన్నెపోర్

బాలాయణగూడబోరసా - హైదరాబాద్

జ్యోతిషం

[illegible] ఉద్యోగి, ప్రమోషన్, పిలలు మొదలగువారికి సరైనసలహా పొందండి. స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు: ఉ 8-00 నుండి 12-00 సా 4-00 నుండి 8-00 గంటలు సంప్రదించండి

ఆర్. శకీలా

నాంపల్లి రిలీఫ్ స్టేషన్ ఎదుట

పోలిసు స్టేషన్ ఎదుట హైదరాబాద్

(Khan & Sons)

ఏజంటు కావలెను

ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్ పట్టణంలో మా దినపత్రికలకు అమ్మకం ఏజంటుగా పనిచేయుటకు తమ స్వంత బాధ్యతలపైన పలుకుబడిగల విద్యావేత్త కావలెను.

ఇతర వివరాలకు వ్రాయండి: సర్క్యులేషన్ మేనేజర్, "దక్కన్ క్రానికల్", 36, నరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3



డిస్ట్రిబ్యూటర్లు:

మెసర్స్: రామ్ అండ్ రాయ్ H-1-752 మొదటి అంతస్తు బ్యాంక్‌వీధి: హైదరాబాద్-1 ఫోన్: 44497

" శ్రీనివాస్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, స్టేషన్‌రోడ్ పవర్‌పేట ఏలూరు (పశ్చిమ గోదావరిజిల్లా) ఫోన్: 258

" కె గోపాలయ్య, రాజాజీవీధి, అనంతపూర్.

" సి ఎస్ రెడ్డి 40/441-డి రైల్వేస్టేషనరోడ్, కర్నూల్.

" సోహం ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ 18-2-20: మహారాజ్‌పేట, విశాఖపట్నం-2-ఫోన్: 4536

(GAUTAM)



గిరిజన అభివృద్ధికి కొత్తవిధానం అవసరం

ఒరిస్సాలో పరిశీలన జరిపిన బృందం సూచన: జాప్యం జరిగితే వెల్లువరావచ్చని హెచ్చరిక

విశాఖపట్టణం సెప్టెంబరు 26 (యు ఎన్ ఐ)

సామాజిక, ఆర్థిక రంగాలలో సర్వర్ణ హిందువుల వాటాల్యం, సంపన్నులు కలిగించే అపరోధాలవల ప్రభుత్వం ఆశించినట్లు ఒరిసా లోని గిరిజనులు అభివృద్ధి పథంలో ముందుకు పోలేకుండా ఉన్నారని ఒక పరిశీలనలో వెలడైనది

ఒరిసా లోని రురుబన్ వారాయణపట్నం అనే గిరిజన బాకులో హైదరాబాదీలోని సామాజికాభివృద్ధి శాఖీయ సంస్థ ఆ పరిశీలన జరిపింది

గిరిజనులకు నాయకత్వం లభించకుండా సవర్ణ హిందువుల ఆధంకేవల రరుబన్ బాకు గిరిజనులలో వేర్పాటు ధోరణి పెరుగుతున్నదని ఆ బృందం హెచ్చరించింది

గిరిజనుల భౌతిక పరిస్థితులనూ సాంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ఒక మాతనవిధానాన్ని రూపొందించని పక్షంలో "ఇప్పటికే పెలుబికేసిలో ఇన్న గిరిజన వెలువ ఏ క్షణంలోనైనా పెలుబుకవచ్చు"ని డిన్ శ్రీ ఆర్ ఎన్ హవల్దార్ హెచ్చరించారు

అడవులోకొన్ని ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతంగా పకటించడం తదితర ప్రభుత్వ విధానాలు వారాయణపట్నం బ్లాకులోని గిరిజనుల స్వేచ్ఛకు అంతరాయమై వారు దారి ద్యానికి గురికావడానికి దారితీసాయని ఆ పరిశీలనలో వెల్లడైంది

"అటవీ ప్రాంతాలకు సంబంధించి నూతన శాసనాలను అమలుపరచడంతో, ఇక మార్గాంతరం లేక కేవలం మనుగడ కోసం ఆశ్రయాలను గిరిజనులు ఉల్లంఘించవలసి వస్తున్నది ఈ ప్రాంతంలో గిరిజనులలో అశాంతికి అదే బీజాలువాటుతున్నది" అనికూడా ఆ బృందం తన నివేదికలో పేర్కొన్నది ఆ ప్రాంతంలో రాజకీయ ప్రాబల్యం కొరత నక్సలైట్లవల్ల కొత్త తీరిందనికూడా ఆ బృందం తెలిపింది

రురుబన్ బాకులో మంచి దూములు గిరిజనేతరుల ఆధీనంలోనూ రాతి దూములు గిరిజనుల అధీనంలోనూ ఉన్నాయని ఆ పరిశీలనలో తేలింది

40 లక్షల టన్నుల బియ్యం సేకరణకు కేంద్రానికి సిఫార్సు

న్యూఢిల్లీ సెప్టెంబర్, 26 (పి టి ఐ)

ప్రభుత్వం 1972-73 సంవత్సరంలో నలబై లక్షల టన్నుల బియ్యాన్ని, బరీప్ పంటల నుండి ఆరు లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాలని వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సు చేసింది

రానున్న మాసాలలో బాగా తగ్గిపోనున్న ఆహార ధాన్యాల నిల్వలను పెంచడం కోసం ధాన్య సేకరణంలోపైన సూచించిన లక్ష్యాన్ని ప్రాముఖ్యం ఉందని కమిషన్ పేర్కొన్నది

వచ్చే ఆర్థిక సంవత్సరం ఆరంభంలో ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఆహారధాన్యాల నిల్వలు బరీప్ పంటలనుండి వచ్చే ధాన్య సేకరణపై ఆధారపడి ఉంటాయని కమిషన్ తెలిపినది

పౌర్యూర్ మెంట్ ధరల విషయంలో మేలిరకం వరి ధాన్యానికి ప్రస్తుతపు పౌర్యూర్ మెంట్ ధర క్వింటాలికు 54 రూపాయలు లేదా అంతకన్న తక్కువగా ఉన్న రాష్ట్రాలలో రెండు రూపాయలు పెంచాలనీ ప్రస్తుతపు ధర 55 రూపాయలు ఉన్న రాష్ట్రాలలో ఒక్క రూపాయి హెచ్చించాలని కమిషన్ సూచించినది ప్రస్తుతపు ధర 56 రూపాయలు లేదా అంతకన్న ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో ధరను హెచ్చించరాదని కూడా తెలిపినది.

విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా సిబ్బంది సంఘ కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబర్ 26

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా సిబ్బంది కార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది రాష్ట్రాల ఎన్ టి యు సి అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బందికి కూడా కనీస బోనస్ 8.33 శాతం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు

సిబ్బంది సంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు జి సంజీవరెడ్డి (అధ్యక్షుడు) ఎం. లక్ష్యయ్య (కార్యనిర్వహణాధ్యక్షుడు) నజీర్ అహమ్మద్, వీరభద్రం, అప్పారావు (ఉపాధ్యక్షులు) డి అప్పారావు (ప్రధానకార్యదర్శి) జాన్‌మోహన్, ఎం ఎ కరీం, జి ఎన్ ఆచార్య, మహమ్మద్ ఇషాక్, బి భానుదేవ్ చిన్న, జంగయ్య (కార్యదర్శులు) ఎ రామయ్య (ఆఫీస్‌కార్యదర్శి) జి మోజెస్ (కోశాధికారి).

ఖమ్మం జిల్లాలో రబీ జొన్న పంట కార్యక్రమం

ఖమ్మం, సెప్టెంబర్ 26

బరీప్ పంట కాలంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్న ఖమ్మం జిల్లాలో, రబీ కాలంలో వైనా మంచి పంటలు పండే అవకాశం కలుగజేయడానికి గాను ప్రభుత్వం పెద్ద ఎత్తున రబీజొన్న కార్యక్రమం తలపెట్టింది ఈ కార్యక్రమం క్రింద విత్తనాలకు 25 లక్షలూ, ఎరువులకు 87 లక్షల 50 వేల రూపాయలు అప్పుగా మంజూరు చేయడానికి ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించింది ఈ కార్యక్రమం ద్వారా పద్నాలుగు వేల కంటె రెట్టింపు పంట పండేటు వంటి హైబ్రిడు జొన్న 50,000 ఎకరాలలోనైనా సాగులోనికి వస్తుందని భావించబడుతూంది వర్షాలు లేక బెరువుల క్రింద పరిణామపడని భూములు, వల్లరేగడి భూములు హైబ్రిడు జొన్నతో సాగుచేయబడతాయి ఖమ్మం, భద్రాచలం, మధిర తాలూకాలలోని భూములలో ఎక్కువ విస్తీర్ణం ఈ జొన్న సాగు క్రిందికి వస్తుంది.

ఎకరాకు 25 రూపాయల చొప్పున ప్రతి రైతుకు 175 రూపాయల వరకు విత్తనాల "బరీదుకు" ఎకరాకు 70 మెట్ల చేలకు 195 నీటి సాగు అయ్యే చేలకు ఎరువుల కొరకు రైతులకు ఋణాలు ఇస్తారు

ఈ కార్యక్రమం అంతా అమలు పరచడానికి సరిపడినన్ని విత్తనాలు, ఎరువులు వ్యవసాయ శాఖవారు సేకరించి వివిధ పంచాయితీ సమితుల ద్వారా రైతులకు సరఫరా చేసే ఏర్పాటు చేసారు క్రితంవారంలో పడిన వర్షాలు ఈ కార్యక్రమం చురుకుగా అమలు పరచడానికి అనకూలాన్నిచ్చాయి రైతులు అంతా ఎంతో ఉత్సాహంగా విత్తనాలు ఎరువులు తీసికెడుతున్నారు.

అనంతపురంజిల్లా నక్సలైట్ నాయకుడు బండయ్య అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

అనంతపూర్, సెప్టెంబర్ 26

నల్లకెడవు దోపిడీ కేసులో నిందితుడు అనంతపురం జిలా నక్సలైట్ నాయకుడు బండయ్యను తాడిపత్రి వద్ద గత 19వతేదీన అరెస్టు చేసారు బండయ్య నృసింహ ఉపాధ్యాయుడు,

ఆయనను వెంటనే కోర్టులో హాజరు పరుచాలని యువజన సంఘాలు విస్తృత ప్రచారం చేసాయి బండయ్యను బలవంతాన పంపి ఉంచారని వారు ఆరోపించారు

బావినుండి నీళ్ళు తోడినందుకు హరిజనునికి దండన

ఖాండ్వాజిల్లా గ్రామంలో 17 మంది అరెస్టు

ఖాండ్వా, సెప్టెంబర్ 26 (పి టి ఐ)

ఊరుబావినుండి నీళ్ళు తోడుతున్నారని ఒక హరిజనుని దండించిన నేరం పై ఖర్వాలె జిల్లాపింగున్ గ్రామంలో మొన్న 17 మందిని అరెస్టు చేసారు

ఆ హరిజనునినుండి వారు 72 రూపాయల జరిమానా కూడా వసూలుచేసినట్టు ఇక్కడకు సమాచారం అందినది

జ్యోతి కళా సమితి ఎన్నికలు

పరి సెప్టెంబర్ 26

వర్గి జ్యోతికళాసమితి కార్యవర్గసభ్యులుగా క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

శ్రీ కె జగన్మోహనరెడ్డి (సమితి ప్రసిడెంటు) శ్రీ వ రామచంద్రారెడ్డి శ్రీ డి అనంతరెడ్డి శ్రీ యస్ వెంకటాచారి (సర్పంచ్) గౌరవసభ్యులుగా ఎన్నికైనారు

అధ్యక్షులుగా శ్రీ ఆర్ శ్రీనివాసాచారి కార్యదర్శిగా శ్రీ ఇ మహాలక్ష్మయ్య కోశాధికారిగా శ్రీ మహాబూబ్ అలీ, వాద్యబృందం ఇన్చార్జిగా శ్రీ పి చిన్నయ్య, సంగీతోపాధ్యాయులుగా శ్రీ శంకరప్ప ఎన్నికైనారు

రాయికల్‌లో వయోజన పాఠశాల

రాయికల్, సెప్టెంబర్ 26

కరీంనగర్ జిలాలోని రాయికల్‌లోఉత్సాహవంతులైన యువతులకు విద్యాదానం చేయడానికి వయోజనపాఠశాలను స్థాపించారు వగలంతాతీరికలేని కార్మికులు కర్షకులు రాత్రులందు ఈ పాఠశాలలో ఉచితముగా విద్యను పొందుతున్నారు.

ఇట్టి పాఠశాల వ్యవస్థాపకులైన శ్రీ స్వామిజియ్యరు తోడుగా ఉచితవిద్యాబోధనకై శ్రీ తులసి జగన్‌మోహనాచార్యులు ఒప్పుకొని తరగతులను నిర్వహిస్తున్నారు.

కార్మికుల భీమా పథకం సిబ్బంది ఆందోళన

హైదరాబాద్ సెప్టెంబర్ 26

ఈ నెల 12నుండి 16వ తేదీవరకు కార్మికుల ప్రభుత్వ భీమా కార్పొరేషన్ (ఇ ఎస్ ఐ సి) సిబ్బంది దేశవ్యాపంగా "అజాచివేత చర్యల నిరసనవారం" నిర్వహించారు

తమిళనాడు మధ్య ప్రదేశ్ పశ్చిమ బంగాల్ రాష్ట్రాలలో కార్పొరేషన్ సిబ్బంది పై అధికారుల అజాచివేత చర్యలపట్ల నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమాల చివరిదినాన జరిగిన సభకు శ్రీ మీర్ అఫ్జల్ అలీ అధ్యక్షత వహించారు

ఎముల కార్మిక నాయకుడు శ్రీ ఎ శ్రీరాములు ఈనలిలో ప్రసంగిస్తూ అధికారులు తమ కింది ఉద్యోగులను గురించి "రహస్య నివేదిక"లు పంపటం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కడా ఆదరణలో లేదని అందువల్ల ఈపద్ధతిని మన దేశంలోకూడా రద్దు చేయాలని అన్నారు

కార్పొరేషన్ సిబ్బంది సంఘం పరాన కార్యదర్శి శ్రీ బిస్వాచారి తన నివేదిక సమర్పిస్తూ కార్పొరేషన్ అధికారులు సిబ్బందిపట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించటము అజాచివేత చర్యలకు పూనుకొనడము మానుకొని కార్మికమంత్రి ఇచ్చిన బాధ్యతలకు అమలు జరపాలని కోరారు

ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి నాగేశ్వరరావు సభకు వందన సమర్పణ చేశారు

షేక్ అబ్దుల్లాకు కాంగ్రెస్ అధ్యక్షుని సలహా

శ్రీనగర్, సెప్టెంబర్ 26 (పి టి ఐ)

అస్థవిపయాలు మానివేసి షేక్ అబ్దుల్లా జాతీయ సేవలో ప్రవేశించాలని కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ డి శర్మ నిన్న సలహా ఇచ్చారు

డాక్టర్ శర్మ పార్టీ కార్యకర్తల సమావేశంలో వస గనూ బంగ్లాదేశ్‌తో కాశ్మీర్‌ను పోల్చడానికి వీలులేదని అన్నారు. బంగ్లాదేశ్‌ను 22 పశ్చిమ పాకిస్తాన్ కుటుంబాలు దోపిడీచేశాయని కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం 90 శాతం ప్రణాళికా వ్యయాన్ని భరించుతున్నదని తెలిపారు

వనపర్తిలో మంత్రి మునుస్వామి పర్యటన

వనపర్తి, సెప్టెంబర్ 26

వర్షాభావ పరిస్థితులను పరిశీలించడానికి మంత్రి శ్రీ డి మునుస్వామి ఈ నెల 17న జేడీన ఇక్కడికి వచ్చారు కలెక్టర్ శాసనసభ్యులు ఇతర అధికారులు మంత్రి వెంట వచ్చారు సహాయ కార్యక్రమాల గురించి మంత్రి కలెక్టర్‌కు సూచనలు చేశారు



ఆధునికమైన పుష్టినిచ్చే ఆహారపదార్థమైన పానీయం!

వీవా పుష్టిని యిస్తుంది. వీవా చాలా రుచికరమైనది. త్వరగా కరుగుతుంది అధిక శక్తిని యిస్తుంది. పెద్దలకు నచ్చుతుంది వీవా. పిల్లలకు ఎంతో యిష్టం వీవా.

ఎందువలనంటే వీవాలో శుద్ధమైన క్రీమ్‌గల పాలే కాకుండా యింకా ఎన్నో ఉన్నాయి వీవాలో ఉన్న ప్రోటీనులు మీకు శక్తిని యిస్తాయి. వీవాలోని కార్బోహైడ్రేట్లు మీకు రోజంతా పని చెయ్యటానికి కావలసిన స్ఫూర్తిని యిస్తాయి. వీవా గోధుమలు మరియు మాల్టెడ్ బార్లీతో పరిపూర్ణమైనది కావటం వలన. వీవా అన్నిటికన్న రుచికరమైన, బలవర్ధకమైన ఆహార పానీయం

వీవా ఆధునిక పద్ధతులలో తయారు చేయబడినది అందుకే దీనిలోని బలవర్ధకమైన పదార్థాలు ఏమాత్రం నష్టంకావు ఇది త్వరగా కరుగుతుంది కూడాను. ఇవాళే మీ యింట్లోవాళ్ళ కోసం ఒక బాటిల్ వీవా తీసుకురండి., నూతన శక్తినీ, స్ఫూర్తినీ పొందండి.

ఎక్కువ రుచికోసం, అధిక శక్తి కోసం ఆధునికమైన వీవా

Prabhat

27 28 తారీఖులు
ప్రతిరోజు ఉదయం 11-30 గం
"కదలడు వదలడు"
శ్రీ యన్.టి రామారావు జయలలిత, ముక్కామల, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు

11వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 2-30 6-00 9-30

విజయలక్ష్మి సెలెక్టు అశోక్
అమీర్ పేట లోలారంమహబూబ్ నగర్
రవీంద్ర రాజశ్రీ
మహబూబాబాద్ జనగాం

విజయవంతమైన 8వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30



వెంకటేశ తీరందాజ్
ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్ కరీంనగర్

నేడే చూడండి నేడే చూడండి
రోజూ 3 ఆటలు: 2.30, 6-15, 9-30



రీగల్ - సైదాబాద్

విజయవంతమైన 24వ సంయుక్తవారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

అప్సర-లాల్‌దర్వాజ

నేడే చూడండి నేడే చూడండి
ఈస్టిండియా అఖిలం కంపెనీ [పై] వారి
అల్లరి అమ్మాయిలు
నిర్మాత:ఇ.ఎస్.మూర్తి
సాగర్ హైదరాబాద్
బాలాజి మహబూబ్ నగర్
అలంకార్ సికింద్రాబాద్
రోజూ 2-30, 6-00 9-0
అంబేద్కర్ నగర్ రాధాకృష్ణ-మహబూబ్ నగర్
ప్రేమ్-నల్గొండ
ఈస్టిండియా రిలీజ్

అప్సర-లాల్‌దర్వాజ
నేడు రేపు
ఉదయం 11-30 గం.
మొనగాళ్ళకు మొనగాడు
శ్రీ ఎస్ వి రంగారావు, హరనాథ్, రేలంగి, కృష్ణకుమారి, ప్రసన్నలక్ష్మి

యన్.టి ఆర్ చలనచిత్రోత్సవము
30-9-72 నుండి
శాంతిలో ఉ॥ 10-30 గంటలకు
నేడు
శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం
ఎన్ టి రామారావు సావిత్రి ఎస్ వరలక్ష్మి
రేపు నర్తనశాల
రేటు: 2.60 రు 1-00, 1-50, 2-00, 2-50

నేడు మధ్యాహ్నం 3-00 గంటలకు
విడుదల
(మూడురోజులు మాత్రమే)
"రిక్షా రాముడు"
ఎస్ జి రామచంద్రన్, పద్మిని
రోజూ 3-00, 6-15, 9-30
జగత్
సయీదాబాద్ హైదరాబాద్

23వ సంయుక్త వారం
100వ రోజు సమీపిస్తున్నది

ప్రభాత్ - హైదరాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
శ్రీరామాటాకీస్-జడ్చర్ల
శ్రీనివాస-జనగాం

నేడే చూడండి
శ్రీ భాష్ బేబి
నిర్మాత దర్శకత్వం
ఎన్ ప్రసాద్

తా॥ జగయ్య సావిత్రి, దేవిక, బేబిరాణి వగైరా
దీపక్ చిత్రాంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30 6-00, 9-30
మరియు
రామ వెంకటలక్ష్మి
వరంగల్ ఖమ్మం
కేకేనేని రిలీజ్

అడ్వాన్స్ బుకింగ్
విశ్రాంతి: ఉ: 11-00 నుండి 1-00గంట వరకు సా: 4-00 నుండి 6-00 వరకు
శామ్, అజంతా: ఆటలవేళలో
29-9-72 శుక్రవారం
మధ్యాహ్నం 12-30
గంటలకు గొప్ప ప్రారంభం
పి. వీ. విలిమ్స్
"బన్సి బిర్జు"
(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: ప్రకాష్‌వర్మ
సంగీతం: విజై రాఘవరావు
శుక్రవారంనుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-00
విశ్రాంతి శామ్
ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ ఎయిర్ కండిషన్డ్ హైదరాబాద్
అజంతా
సికింద్రాబాద్
విశ్రాంతిలో రేపు రాత్రి 9-30 గంటలకు
గొప్ప ప్రీమియర్ షో
-ఎలిమ్‌లోక్ రిలీజ్

భారత-అమెరికా సంబంధాలు మెరుగు పరచడానికి తొలిచర్య

వాషింగ్టన్ సెప్టెంబర్ 26 (ఎ పి)
గత డిసెంబర్‌లో భారత-పాక్ యుద్ధం కొనసాగుతుండి దానాటికి దిగజారిపోయి కనీస స్థాయికి పడిపోయిన భారత-అమెరికాల సంబంధాలను మెరుగు పరచడానికి నిన్న చిన్నదైనా ఎంతో ప్రాధాన్యంగల తర్కగైకొన్నారు.

భారత రాయబార కార్యాలయంలో జరిగిన విందులో అమెరికా ఉపకార్యదర్శి జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ఉభయ దేశాల మధ్య సంబంధాలలో గత 25 సంవత్సరాల కాలంలోను ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా దీర్ఘకాలిక దృక్పథంతోనే ఉభయ దేశాలు వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్రపతికి భారత ప్రజలకు "టోస్ట్" కిస్తారు

ఇకముందు ఉభయ దేశాలు పరస్పరం గౌరవంతో ఇరుదేశాలకు లాభదాయకమయ్యే విధంగా వ్యవహరించ గలవని ఆయన ఆశాభావం వక్తపరిచారు.

ఆర్థిక మంత్రి శ్రీ ఫఖ్రీ చవాన్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కృషికి అమెరికా చేసినసహాయాన్ని ఇందిరాఎప్పుడూ గుర్తుపెట్టుకొనే ఉన్నదన్నారు.

"మా దేశభద్రతకు సంబంధించిన అంశాలపై ఉభయ దేశాల మధ్య తలెత్తిన విభేదాలను గూర్చి ప్రస్తావించ దానికి ఇది సమయం కాదు" అని శ్రీ చవాన్ అన్నారు అయితే మనం గతానికి బందీలం కాకూడదు భవిష్యత్తును గూర్చి యోచించాలి" అని కూడా ఆయన అన్నారు

ప్రెసిడెంట్ నిక్సన్‌కు, అమెరికా ప్రజలకు శ్రీ చవాన్ "టోస్ట్" కిస్తారు.

భద్రావతి ఫ్యాక్టరీలో లాకౌట్ తొలగింపు

బెంగుళూరు సెప్టెంబర్ 26 (పి టి ఐ)
భారం రోజుల క్రింద భద్రావతి ఇనుము ఉక్కు ఫ్యాక్టరీలో ప్రకటించిన లాకౌట్‌ను నిన్న తొలగించారు. రేపటి నుండి ఫ్యాక్టరీలో తిరిగి పని ప్రారంభమవుతుందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

మీ దుస్తులపూర్తి జాగ్రతకు:
* శుభ్ర పరుచుట
* రంగులువేయుట
* డార్నింగ్
* బాగుచేయుట
జ్ఞాపకముంచుకొనండి:
ఫ్యాషన్స్ (ఎక్స్)
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్
హెడ్డాఫీసు అండ్ ఫ్యాక్టరీ
43, లోయర్ టాంక్ బండ్; సికింద్రాబాద్
మీ సేవకై 22 బ్రాంచీలు గలవు

దక్షిణకొరియా ప్రధానితో జి.జి. స్వెల్ సమావేశం

సియోల్, సెప్టెంబర్ 26 ఎ పి
లోకసభ డిప్యూటి స్పీకర్ శ్రీ జి జి స్వెల్ నేడక్కడ దక్షిణ కొరియా ప్రధాని కిమ్ జాంగ్ పిల్‌ను కలుసుకున్నారు

దక్షిణ కొరియా అసెంబ్లీ స్పీకర్ చెక్-టూ-చిన్ ఆహ్వానంపై భారత ప్రతినిధివర్గం దక్షిణ కొరియాలో ఐదురోజుల పాటు పర్యటించే దుకు శ్రీ స్వెల్ వాయత్యాన ఇక్కడికి వచ్చింది

ఈ ఏడాది బంగ్లాదేశ్‌కు 4కోట్ల విలువజేసే బొగ్గు ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (యు.ఎన్ ఐ)
భారతదేశం ఈ ఏడాది తన బొగ్గు ఎగుమతులలో మూడు వంతులను బంగ్లాదేశ్‌కు సరఫరా చేసుంది

1972-73 మనదేశం మొత్తం 6కోట్ల రూపాయల విలువగల బొగ్గు ఎగుమతి చేసుందని భావిస్తున్నట్టు అధికారులు, లోహాల వాణిజ్య కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. రామచంద్రన్ చెప్పారు ఇందులో బంగ్లాదేశ్ 4కోట్ల విలువగల బొగ్గును దిగుమతి చేసుకుంటుంది

బంగ్లాదేశ్‌కు బొగ్గు ఎగుమతి ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రారంభమైనదని ఆ యన చెప్పారు.

'కోటా'లో 15మంది విద్యార్థుల అరెస్టు

జైపూర్, సెప్టెంబర్ 26 (యుఎన్ఐ)
కోటాలో ప్రాంతీయ విశ్వవిద్యాలయాన్ని నిలిపివేయాలని, స్థానిక పారిశ్రామిక సంస్థలలో 80 శాతం ఉద్యోగాలను కోటా యువకులకు ఇవ్వాలని కోరుతూ ఆందోళన సాగిస్తున్న సందర్భంలో సుమారు వెయ్యిమంది విద్యార్థులు నిన్న కోటాలో ఒక పారిశ్రామిక సంస్థలోనికి బలవంతంగా ప్రవేశించగా పోలీసులు 15 మందిని అరెస్టు చేసారు

రైల్వేలైన్‌పైనవిద్యార్థులు నిన్న అనేక గంటలసేపు బైఠాయింపు జరిపారు తత్ఫలితంగా రైళ్ళ రాకపోకలలో అడుగంటల ఆలస్యం జరిగింది పోలీసులువచ్చి విద్యార్థులను అక్కడి నుండి తరిమివేశారు

కొందరువిద్యార్థులు కోటాలోనా పాసింజరు రైలుపై రాళ్ళు రువ్వారనికూడా తెలిపింది

కోట పారిశ్రామిక ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించారు

అవినీతి నిర్మూలనలో తోడ్పడడానికి యువజనుల సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 26
అవినీతి, నిరుద్యోగం, బ్లాక్‌మార్కెటింగ్ మున్నగు బాధి నిర్మూలనలోను, సామాన్య ప్రజల హక్కుల రక్షణలోను ప్రభుత్వానికి సహాయపడేందుకు యువజనులను సమీకరించే నిమిత్తం నేతాజీ యువజన సంఘం అక్టోబరు 1వ తేదీ సాయంత్రము 6 గంటలకు ముషీరాబాద్‌లో గల కార్మిక సంక్షేమ కేంద్రంలో ఒక సమావేశం ఏర్పాటుచేసింది

రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు టి అంజయ్య, కె ప్రభాకర రెడ్డి, ఎం. వి. కృష్ణారావు ఈసమావేశానికి హాజరవుతారు. యువకులు అధికార దాహంగల వ్యక్తుల వలుకుబడికి లోనుకాకుండా దూడటంకూడా ఈ సమావేశం నిర్వాహకుల ఆశయాలలో ఒకటి

రాష్ట్రంలో కొత్త రైల్వేలైనుల నిర్మాణంపట్ల బోర్డు విముఖత

ముఖ్యమంత్రికి మజ్దూర్ యూనియన్ సమర్పించిన మెమొరాండంలో తగు చర్యలకై విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 26
బీబీనగర్-వడికూడ్ బ్రాడ్‌గేజిలైన్ నిర్మాణానికి సంబంధించి, మాచెర్ల గుంటూరు మీటర్ గేజ్‌లైనును బ్రాడ్‌గేజిగా మార్చడానికి సంబంధించి 1973-74సంవత్సరంలో ప్రాథమిక కార్యక్రమాలేవీ చేపట్టనవసరం లేదని రైల్వే బోర్డు జూలై 28వ తేదీనాడు వ్రాసిన ఒకలేఖ ద్వారా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను ఆదేశించినట్టు దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ తరపున ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె చైతన్య ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుకు నేడు సమర్పించిన ఒక మెమొరాండంలో తెలియ వరచారు

కొత్త రైల్వే మంత్రి పదవీబాధ్యతలను స్వీకరించగానే ప్రాజెక్టు ప్రాంతాలలో రైల్వేలైనుల నిర్మాణం కార్యక్రమాలకు ప్రాధాన్య మిస్తానని అన్నారని పేర్కొంటూ దానివల్ల ఆయన హర్షం ప్రకటించారు గుంటూరు-మాచెర్ల లైను మధ్యగేజ్‌గా మార్చడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని అభిప్రాయపడినారు రాష్ట్రంలో నిర్మించదగు రైల్వేలైనులను ప్రాధాన్య క్రమంలో చాలా సమర్పించాలని శ్రీ కె హనుమంతయ్య రైల్వేమంత్రిగా ఉండగా కూడా కోరారు రాష్ట్ర ప్రభుత్వం జాబితాలు పంపినది ఇప్పుడు రైల్వేబోర్డు వారి ప్రాజెక్టు వివేదిక వచ్చింది ఎంతో ఎదురుచూచిన ఈ వివేదిక నిరాశను కలిగిస్తున్నది

ఈవత్సరం నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతానికి సౌకర్యంగా ఉండటానికి కూపొందించబడింది ముఖ్యంగా నల్లగొండ జిల్లాను రైల్వేపటంలోకి ఎక్కిస్తుంది రామన్నపేట, మిర్యాలగూడ తాలూకాలను హైదరాబాద్‌తో కలుపుతుంది

ఇది కోసాలో సత్యమ్నాయ మార్గాన్ని కల్పించడమేగాక హైదరాబాద్, మదరాసు మధ్య మార్గాన్ని 84 కిలోమీటర్ల మేర తగ్గిస్తుంది ఆర్థికంగా లాభసాటి మూడేళ్ళపాటు 20 వేల మందికి ఉపాధి లభిస్తుంది అందువేత దీనిని 1972-73 వత్సరాలలోనే చేర్చడం అవసరం

గడచిన పంచవర్ష ప్రణాళిక లన్నిటిలోను మనకొత్తలైను కూడా మంజూరు చేయు లేదనే విషయం దృష్టిలో ఉంచుతుని ఈ వత్సరం నివయంలో గట్టి ప్రయత్నం చేయాలని ఆ మెమొరాండంలో కోరారు

రాఘవన్ హత్యకు ఉపయోగించిన ఆయుధాల పట్టివేత

అనుమానితులను రిమాండ్‌కు పంపుతూ మేజిస్ట్రేటు ఉత్తర్వు

బెటూర్, సెప్టెంబర్ 26 (యు.ఎన్.ఐ.)
మార్క్సిస్టు నాయకుడు అజికోడన్ రాఘవన్ హత్య సందర్భంగా అరెస్టు గావింపబడిన కమ్యూనిస్టు యూనిటీసెంటర్ ప్రధాన కార్యదర్శి ఎ. వి. అర్జున్‌ను మరి నలుగురిని గతరాత్రి ఇక్కడ మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు. వారిని 15 రోజుల పాటు కస్టడీలోఉంచవలసిందిగా మేజిస్ట్రేటు ఆదేశించారు. వారిని వియూర్ సబ్‌జైలుకు పంపారు.

రాఘవన్ హత్యకై హంతకులు వినియోగించిన ఆయుధాలను పోలీసులు కనుగొన్నారు. రాఘవన్ హత్యచేయబడినపోటుకు రెండు వర్లాంగుల దూరంలోఉన్న ఒక బిడ్డి క్రింద దాచిన ఆయుధాలను హంతకులలో ఒకవ్యక్తి పోలీసులకు చూపాడు.

జబల్‌పూర్‌లో విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం

జబల్‌పూర్ సెప్టెంబర్ 26 (పి టి ఐ)
పరీక్షల నిర్వహణను నిరోధించేందుకు యత్నించి, పోలీసులపై రాళ్ళు రువ్విన కొందరు విద్యార్థులను చెదర గొట్టేందుకు నిన్న ఇక్కడి విశ్వవిద్యాలయ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారని తెలా మేజిస్ట్రేటు ఒక ప్రకటనలో తెలిపారు

విద్యార్థులు రాళ్ళురువ్విన సంఘటనలో ఒక సబ్‌ఇన్స్పెక్టరు 15 మంది పోలీసులు గాయపడినట్లు అయిన చెప్పారు

విద్యార్థులు కళాశాల భవనానికి కూడా కొంత నష్టం కలుగ జేసారని కళాశాల వర్క్‌షాపునకు నిప్పంటించేందుకుయత్నించారని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ఒక విద్యార్థికి గాయాలు తగిలాయి. అయితే పరీక్షలు మాత్రం ఎట్టి అంతరాయం లేకుండా యథావిధిగా కొనసాగాయి

గతంలో పెద ఎత్తున కాపీలు జరిగిన దృష్ట్యా పరీక్షల పర్యవేక్షకులుగా వచ్చిన టీచర్ల పట్ల విశ్వవిద్యాలయ అధికారుల పట్లపై పోలీసు పికెటు ఏర్పాటుచేయడం పట్ల విద్యార్థులు నిరసన తెలిపారు.

ఉట్నూర్ తాలూకాలో హరిజన కాలనీకి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
ఉట్నూరు, సెప్టెంబర్ 26
ఉట్నూరునమితిగం గన్నపేట గ్రామానికి చెందిన "కస్తూర్బానగర్" హరిజన కాలనీకి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కె. భీమరావు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు

ఉట్నూరు సమితి చేపట్టిన ఆరు హరిజన కాలనీలలో ఇదొకటి.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు విధానసభ సభ్యుడు శ్రీ ఎస్. ఏ దేవకి అధ్యక్షత వహించారు

సమితి అధ్యక్షుడు శ్రీ ఆత్రం లింగు మంత్రికి స్వాగతం చెప్పారు.

పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ కె ఆశన్న, శ్రీయుతులు మానికిరావు శాలు ద్దీన్, అంబాజీ తదితరులు పసంగించారు

బ్లాకు పౌరసంబంధాల సహాయ ధికారి శ్రీ డి. వి. గోపాలరావు వందన సమర్పణ చేశారు.

వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి సరఫరాలో ఇబ్బందుల పరిశీలన

ప్రత్యేక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26
విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో వ్యవసాయదారులు గ్రామ ప్రాంతాలలోని ఇతర వాడకందారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వీటి పరిష్కారం నిమిత్తం సూచనలు చేసేందుకుగాను భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసింది ఈ సంఘానికి కేంద్ర ప్రభుత్వ వీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ బి ఎన్. కుర్డీది అధ్యక్షులుగా ఉంటారు గత మాసంలో జరిగిన విద్యుచ్ఛక్తి వ్యవహారాల కేంద్ర సలహా సంఘ తృతీయ సమావేశం చేసిన ప్రతిపాదనను పురస్కరించుకొని ఈ ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేశారు ఈ సంఘం తమ నివేదికను ఆరు నెలలోగా ప్రభుత్వానికి అందచేసుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ (ప్రాజెక్టు విభాగము)
టెండర్ నోటీస్ నెం. 5/GVC-I/72-73

ఈ దిగువ పేర్కొనబడిన పనులను రిజిస్టర్ చేయబడిన మూడవ తరగతి కంట్రాక్టర్ల నుండి సీలు చేయబడిన టెండరు లంప్‌సం కంట్రాక్ట్ కొరకు ఆహ్వానింపబడినవి

క్రమ సంఖ్య	పని వివరము	దరావతు సొమ్ము	కాల పరిమితి	టెండర్ ప్రతుల ధర
1	2	3	4	5
1.	మట్టి కట్ట (లెఫ్ట్ ఫ్లాంక్)			
	(కె) రబుల్ టో-వాల్, రిప్-ర్యాప్ మరియు ఫిల్టర్స్: సిహెచ్ 130 98 నుండి సిహెచ్ 142 00 వరకు	రు 2 480	6 నెలలు	రు, 10
2	అప్ స్ట్రీం రిప్-ర్యాప్ మరియు ఫిల్టర్స్ సిహెచ్: 199 62 నుండి సిహెచ్: 222 00 వరకు	రు. 3,910	6 నెలలు	"
3	అప్ స్ట్రీం రాక్ ఫిల్ మరియు ఫిల్టర్స్ లెవల్ + 1058 నుండి + 1078 మట్టికట్ట రాతి కట్ట కూడలికవద్ద (లెఫ్ట్ ఫ్లాంక్)	రు. 1 880	4 నెలలు	"

1 టెండర్ ప్రతుల కొరకు దరఖాస్తులు 3-10-72 వరకు తీసికొనబడును టెండర్ ప్రతుల ధర నగదుగానే చెల్లించవలెను
2 టెండర్ ప్రతులు 5-10-1972 నుండి 13-10-1972 వరకు ఇవ్వబడును.
3 ఇతర వివరములు టెండర్ ప్రతులలో లభించును

(సం) సత్యనారాయణసింగ్
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి
గోదావరి వ్యాలీ సర్కిల్ నెం. 1,
పోచంపాడ్ ప్రాజెక్ట్ (పి ఒ)
నిజామాబాద్ జిల్లా (ఆం ప్ర)

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు ప్రకటన

ఈ దిగువ తెల్పిన పనులకు పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో రిజిస్టరయిన కంట్రాక్టు మరియు పనుల కంపెనీల నుండి క్రింద సంతకము చేసిన అధికారికే సీలు టెండరు కోరబడుచున్నవి

పని పేరు	సుమారు అంచనా	దరావతుపెకం (పని విలువలో సుమారు2%)	టెండరు పాత్రత అంచనా	పూర్తి చేయుటకు గడువు
రామగుండం, గోదావరి బసిలో (స్పాన్ కల్వర్ట్) 15 ఎమ్ 4 రెంబర్లతోనహా) జడికి నెం 7 ఇన్‌క్లయిన్ నుండి జడికి నెం 8 ఇన్‌క్లయిన్ వరకు బాటర్ ఇండ్ మకాదం రోడ్ వేయుట	రు 1,60 000/-	రు 3 200/-	రూ 10/-	గుర్తింపిన తేదీ నుండి 9 నెలలు

1 టెండరు 20-10-72 తేదీ వరకు తీసుకొనబడును.
2 టెండరు కొత్తగూడెంలో 24-10-72 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెరువబడును
3 టెండరు ఫారములు, నిర్వహింపబడిన పరిమాణములు మరియు స్పెసిఫికేషన్స్ తోనహా పే మాస్టర్ ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ (పోస్టు) ఆంధ్రప్రదేశ్ లేదా డిప్యూటి జనరల్ మేనేజరు ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బెల్లంపల్లి లేదా అసిస్టెంట్ పే మాస్టర్ ఇల్లందు కాలరీస్, ఇల్లందు లేదా అసిస్టెంట్ పే మాస్టర్ మందమర్రి డివిజన్ మందమర్రి, లేదా అసిస్టెంట్ పే మాస్టర్ రామగుండం డివిజన్, రామగుండం లేదా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మెహర్ మంజిల్, పోస్ట్ బాక్స్ నం 18 హైదరాబాద్ హైదరాబాదు-4 ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయముల నుండి 16-10-72 తేదీ వరకు కార్యాలయము పని చేయు రోజులలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనివేళలుగా ఇవ్వబడిన అరీదు చెల్లించి పొందవచ్చును
4 దరావతు చెకును, పే మాస్టర్, కొత్తగూడెం కాలరీస్, లేదా డిప్యూటి జనరల్ మేనేజర్ బెల్లంపల్లి, లేదా అసిస్టెంట్ పే మాస్టర్ ఇల్లందు కాలరీస్, ఇల్లందు లేదా అసిస్టెంటు పేమాస్టర్, మందమర్రి డివిజన్ మందమర్రి లేదా అసిస్టెంటు పే మాస్టర్, రామగుండం డివిజన్, రామగుండం లేదా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మెహర్ మంజిల్, పోస్టబాక్సు నం 18 హైదరాబాదు పి ఒ, హైదరాబాదు-4 రొక్కం గాని లేదా ప్రభుత్వ సెక్యూరిటీస్‌లో గాని డిపాజిట్ చెయ్యాలి. (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారి పేరిట ఎండార్స్ చేయాలి) దరావతు సొమ్ము రసీదు, లేదా సెక్యూరిటీలు టెండరుతోపాటు జతపర్చి మరియు దానిని గురించి వివరములను టెండరుతో బాటు సీల్డు కవరులో వుంచాలి అటు లేని పక్షంలో టెండర్లు చెల్లవు దరావతు చెకు క్రింద బాకీ వున్న బిలులతో సర్దుబాటు చేయమని వల్లే అభ్యర్థనలు అంగీకరించబడవు
5 కంట్రాక్టు సాధారణ నిబంధనల నం 24 కాలాలు మరియు పేర్కొనబడిన మైన్స్ ఏరియా మరియు డెవలప్‌మెంట్ ఏరియాలలో వర్తించే కనీస వేతనముల చట్టం ప్రకారం మార్చుచేయబడిన రేట ఎనంజెక్ 'లు'ను కూడా కంట్రాక్టరు ముఖ్యంగా గమనించాలి (కంట్రాక్టర్లు వారి రేట్లు ఈ రెండు ఏరియాలకు తమ రేటు వర్తించని పక్షంలో కంట్రాక్టర్లు డెవలప్‌మెంట్ ఏరియాలో పనివిలిటి వారి రేట్లను కూడా వెయ్యాలి, మరియు మైన్స్ ఏరియా క్రింద పని చేయవలసివచ్చినపుడు అట్టి పనిని నిర్వహించుటకు ఎంత శాతం వెయ్యాలో తెలుపవలెను
6 ఏ కారణం చూపకుండా అన్ని టెండరు లేదా ఏ టెండరైనా అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు క్రింది సంతకము చేసిన అధికారికి హక్కుగలదు
7 కంట్రాక్టర్లు టెండర్ షెడ్యూల్‌తో అనుబంధించి రిజిస్ట్రేషన్ పారంను సక్రమంగా పూర్తిచేసి అట్టి ఫారాన్ని టెండరుకు జతపరచి పంపి సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్‌తో తమ పేర్లను రిజిష్టరు చేయించుకోవలెను

జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
కొత్తగూడెం కాలరీస్ పోస్టు
ఖమ్మం జిల్లా (ఆంధ్రప్రదేశ్)

మైసూరు రాష్ట్రంపేరు కర్నాటకగా మార్చడానికి కేంద్రం అంగీకారం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (పి టి ఐ)

మైసూర్ రాష్ట్రం పేరును "కర్నాటక"గా మార్చు చేయడానికి కేంద్రమంత్రి వర్గం నేడు అంగీకరించినది

ఇందుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ప్రవేశ పెడతారు

రాష్ట్రం పేరు మార్చడానికి అవసరమైన చర్యలు గైకొనవలసినదిగా కేంద్రానికి విజ్ఞప్తి చేసేసూ కొంతకాలం క్రిందట మైసూరు శాసనసభ తీర్మానం ఆమోదించినది

సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన

మొదటితరగతిలో ప్రయాణం రిజర్వేషన్ 20రోజులు ముందుగా అనుమతించబడింది ప్రయాణం చేసే రోజు లెక్కించబడదు

అడ్వాన్సు రిజర్వేషన్ 20 రోజులకు నిర్ణయించిన కాలపరిమితి సడలింపునకు మధ్యయి ఏ విధమైన కాలపరిమితి లేకుండా రిజర్వేషన్ అనుమతి పరిగణింపబడుతుంది తొలగింపు వర్తగా పరిష్కరించబడుతుంది తొలగింపు హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసే వారు జీతులకు మాత్రమే వర్తిస్తుంది

2-10-72 తేదీ నుండి ఏ విధమైన కాలపరిమితి లేకుండా హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్ (మొదటి తరగతి మాత్రమే) లో; 64 రైలులో రిజర్వేషన్ పుటలుంది

ప్రజలు యీ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోగలరని కోరబడినది

డివిజనల్ సూపరింటెండెంట్
(కమర్షియల్)
సికింద్రాబాద్

PUB-271/72-73

ప్రత్యేక హామీ పత్రాలపై విదేశీమారక ద్రవ్యం కేటాయింపు అవసరం

తాత్కాలిక ఏర్పాటుపై ప్రపంచ బ్యాంకు-ద్రవ్య నిధి సంస్థ సమావేశంలో చవాన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 26 (పి టి ఐ)

1973 జనవరి ఒకటవ తేదీ నుండి కనీసం రెండు సంవత్సరాలపాటు నిర్దిష్ట దేశాలకు ప్రత్యేక హామీ పత్రంపై విదేశీ మారక ద్రవ్యం కేటాయింపునకు తక్షణ చర్యలు గైకొనడం అవసరమని ప్రపంచ బ్యాంకు-అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ భారత ఆర్థిక మంత్రి వై బి చవాన్ గట్టిగా కోరారు

ఈ విషయంలో ఇక ముందు అనుసరించవలసిన విధానంపై ఇష్టాగోష్ఠి చర్చలు ఈవరికే సాగుతున్నాయని భారత ఆర్థిక ద్రవ్య విధానాలను వివరిస్తూ ఆయన అన్నారు

ప్రత్యేక హామీపత్రాలపై విదేశీ మారక ద్రవ్యం కేటాయింపే విషయం గురించి సంవత్సరం అక్టోబరులోగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నిర్ణయం గైకొనగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

ద్రవ్యనిధి వ్యవస్థ సంస్కరణలో లాగంగా ఈ కేటాయింపుల గురించి వివిధ కమిటీలలో బృందాలలో పరిశీలించబడ్డాయి అయితే ఆకారణంగా నిర్ణయాన్ని వాయిదా వేయవలసిన లేదని ఆయన అన్నారు

క్రమబద్ధమైన రీతిలో, నిరంతరం ఆ కేటాయింపులు జరగాలనేది తమ అభిప్రాయమని ఆయన చెప్పారు ఆ ఏర్పాటును అవిచేసే, భవిష్యత్‌లో ద్రవ్యనిధిసంస్థకార్యకలాపాలలో ఈ కేటాయింపుల పద్ధతి ప్రాముఖ్యాన్ని హెచ్చించాలనే దానికి అది అనుగుణం కాదనీ గత కేటాయింపునుబట్టి అతరువాతి కేటాయింపు నిర్ణయం కావాలనేది తమ అభిప్రాయమని శ్రీ చవాన్ జెప్పారు

ద్రవ్యనిధికి సంబంధించిన సంస్కరణలపై జరిగేలోగా వచ్చుతానికిరీ దు సంస్థ రాజకీయ గతంలో కేటాయించిన రీతిలోనే కేటాయించడం అవసరమని ఆయన అన్నారు

సమ ప్రాతిపదికపై దీరకాలం అమలులో ఉండేట్టు అదనపు అభివృద్ధి హామీపత్రం అనుగుణంగా ఆవిదేశీ మారక ద్రవ్య కేటాయింపును నిర్ణయిస్తూ ఆసంస్కరణ జరగాలని శ్రీ చవాన్ కోరారు అంతర్జాతీయాభివృద్ధి సంస్థనుండి వర్ధమాన దేశాలకు నిధులు లభించేటట్టు పద్ధతిని కట్టుదిట్టం చేయాలనికూడా ఆయన సూచించారు

ద్రవ్యనిధికి సంబంధించి చేసే సంస్కరణకు వాణిజ్య-అభివృద్ధి కార్యకలాపాలకు మధ్య సంబంధం ఉండాలని ఆయన అన్నారు ఆసంస్కరణకూ వాణిజ్యానికి మధ్యనే సంబంధం ఉండాలని సంపన్న దేశాలు సూచించాయి

గతంలో తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడానికి సంబంధించి ఒక క్రమపద్ధతిలో వాయిదాలు విధించాలనీ మరియు వడ్డీ రేటు తగ్గించాలనీ ఆయన సూచించారు

ఎట్టి షరతులు లేకుండా లభించినప్పుడే భారత ప్రభుత్వం రుణ సహాయం స్వీకరించినదని ఈ విషయంపై ప్రభుత్వ విధానాన్ని పునరుపరిస్తూ ఆయన చెప్పారు శాశ్వతంగా విదేశీసహాయంపై ఆధారపడే పద్ధతి మంచిది కాదనే అభిప్రాయంతోటే, త్వరిత గతిన స్వయం పోషకత్వ స్థితి సాధించాలనే దానికి భారత ప్రభుత్వం తన ప్రణాళికలలో ప్రాధాన్యమిచ్చినదని ఆయన వివరించారు

పేదదేశాలలో స్వయం పోషకత్వ స్థాయి సాధించాలంటే దేశీయ వనరుల సమీకరణ, వినియోగాలకు సంబంధించి కఠినమైన నిర్ణయాలు గైకొనవలసి ఉంటుంది కొన్ని సందర్భాలలో బాధాకరమైన నిర్ణయాలు కూడా గైకొనవలసి వస్తుందని ఆయన అన్నారు

ప్రస్తుత పరిస్థితులలో అంతర్జాతీయ సహాయ యంత్రాంగం దాదాపరకూ రాజకీయ యంత్రాంగంగా ఉన్నదనీ, అందువల్ల వీలైనంతత్వరలో స్వయంపోషకత్వం సాధించడం ద్వారా వర్ధమానదేశాలకు మరో మార్గంలేదనీ ఆయన అన్నారు

ప్రపంచ బ్యాంకునుండి రుణ సహాయం ఇతోధికం కావడం హర్షదాయకం అయితే నిధుల సమీకరణపై ఒప్పందం కుదరడంలో జాప్యం జరగడంవల్ల అంతర్జాతీయ సహాయ సంస్థనుండి రుణసహాయం దాదాపు పూర్తిగా ఆగిపోయింది అందువల్ల ఆ సంస్థనుండి రుణ సహాయం లభించే దానికి సంబంధించిన విధానాన్ని పునఃపరిశీలించడం అవసరమని ఆయన అన్నారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ గురించి మాటాడుతూ 24 సభ్య త్వ దేశాలతో వర్ధమాన దేశాలు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకోవడం సమర్థనీయమేనని ఆయన అన్నారు ఆ సంస్థలో వర్ధమాన దేశాల సంఖ్య సంద ఉన్నది సంస్థ గైకొనే నిర్ణయంలో తమకుకూడా పాత్ర ఉండాలనే వర్ధమాన దేశాల అభిమతం ఆ బృందాన్ని ఏర్పాటు చేసుకోవడంలో స్పష్టమవుతున్నది అన్ని దేశాలూ కలిసి నిర్ణయాలు గైకొనడానికి వర్ధమాన దేశాల అభిమతాలను పక్షపాతంచే ఈ బృందం పని చేయడానికి మధ్య విరుద్ధాలు ఉండవలసిన అవసరం లేదని శ్రీ చవాన్ అన్నారు

ద్రవ్యనిధి సంస్థకు సంబంధించి చేసే సంస్కరణలు ఎలాఉండాలో రూపొందించే నిమిత్తం సంపన్న దేశాలకూ వర్ధమాన దేశాలకూ చెందిన గవర్నర్లతో కమిటీని వేయడం హర్షదాయకమని ఆయన అన్నారు కొన్ని ముఖ్యమైన దేశాలు గైకొనే నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే సంస్థగానే లోగడ ఇది వ్యవహరించేది ఇప్పుడు ఈ కమిటీ ఏర్పాటువల్ల ఆ పరిమితం తొలగుతుందని శ్రీ చవాన్ అన్నారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు సంబంధించిన సంస్కరణలు సమగ్రమైన రీతిలో ఉండాలని నిక్సన్ అన్నారు సహేతుకమైన రీతిలో పోటీకి అవకాశం ఉండేపద్ధతిలో స్వేచ్ఛా వాణిజ్యం కొనసాగేట్టు చూడడానికి అమెరికా ఒత్తిడి తెస్తుందని ఆయన చెప్పారు

గత దశాబ్దంలో తటస్థపడి వచ్చిన ద్రవ్య సంక్షోభాన్ని గురించి వివిధ దేశాలు [illegible] ఆయన అన్నారు [illegible] ఇది నిక్సన్ అన్నారు

సరిపడినంతగా ధాన్యాల సరఫరాకై కేంద్రానికి విజ్ఞప్తి

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (పి టి ఐ)

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ నేడు ఢిల్లీ నుండి నగరానికి తిరిగి వచ్చారు ఢిల్లీలో ఆయన వచ్చాని శ్రీమతి ఇందిరతోను కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ ఎస్ డి శర్మతోను, కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్‌తోను చర్చలు జరిపారు

రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న దుర్భిక్ష పరిస్థితి గురించి, శాంతి భద్రతలపై దీని ప్రభావం గురించి కేంద్ర నాయకులకు వివరించినట్లు ఆయన పత్రికా విలేకరులకు చెప్పారు

ప్రజల జీవనాధారలను తొలగించేందుకు వెంటనే తగినంత సహాయం అందజేయవలసిందిగా కేంద్ర నాయకులను కోరినట్లు ఆయన చెప్పారు

రాష్ట్రానికి సరిపడినంతగా ఆహార ధాన్యాలు వితరణాలు రసాయనిక ఎరువులు సరఫరా చేయవలసిందిగా కేంద్ర ఆహార మంత్రిని కోరినట్లు ఆయన చెప్పారు

దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో పర్యటించిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల బృందం 60 కోట్ల రూపాయల సహాయం నిమిత్త విజ్ఞప్తి చేసినట్లు ఆయన వెల్లడించారు

అక్టోబర్ 9న బి.ఇడి పట్టాల ప్రదానం

హైదరాబాద్ సెప్టెంబర్ 26

1971 మేనెలలో జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైన మాసాబ్‌టాంక్ ప్రభుత్వ ట్రైనింగ్ కాలేజీ విద్యార్థులకు అక్టోబర్ 9వతేదీ సాయంత్రం 4గంటలకు కాలేజీలో జరిగే ఉత్సవంలో పట్టపరదానం జరుగుతుందని కాలేజీ ప్రిన్సిపాల్ తెలియచేసినారు

పరిష్కారమైన తర్వాతే మిగిలిన అమెరికన్ యుద్ధ ఖైదీల విడుదల

ఉత్తర వియత్నామ్ ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ స్పష్టీకరణ

హనోయ్ సెప్టెంబర్ 26 (ఎ పి)

వియత్నామ్ యుద్ధ పరిష్కారానికి ఒప్పందం కుదిరినప్పుడే ఇక మిగిలిన అమెరికన్ యుద్ధఖైదీలను విడుదల చేసామని ఉత్తర వియత్నామ్ ప్రధాని ఫామ్ వాన్‌డాంగ్ స్పష్టం చేసారు

ఇటీవల విడుదల చేసిన ముగ్గురు అమెరికన్ యుద్ధఖైదీలను తీసుకు వెళ్ళడానికి వచ్చిన అమెరికన్ బృందంతో గత ఆదివారంనాడు ఇక్కడ మాటాడుతూ ఆయన పై విధంగా స్పష్టం చేసారు

వియత్నామ్ యుద్ధ వ్యతిరేకులతో కూడిన అ అమెరికన్ బృందంతో 90 నిముషాలపాటు ఇష్టాగోష్ఠిగా ఆయన మాటాడారు

వియత్నామ్ యుద్ధ పరిష్కారానికి వియత్నాంగ్ సహకార ప్రతిపాదనను సూచించి ది దక్షిణ వియత్నామ్‌లోని మూడు పక్షాల ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూచిస్తూ సెప్టెంబరు 11వ తేదీన దక్షిణ వియత్నామ్ విప్లవ ప్రభుత్వ ప్రతినిధివరం పారిస్‌లో చేసిన వివరణ ముఖ్యమైనదని డాంగ్ చెప్పారు

ఆ పథకం ప్రకారం ప్రస్తుత అధ్యక్షుడైన థీవ్‌కు ఆ ప్రభుత్వంలో స్థానం ఉండదు ఆ పథకం ప్రకారం ఏర్పడే ప్రభుత్వంలో సైగాన్ ప్రతినిధులు మూడవ వంతు మేర ఉండవచ్చు థీవ్‌ను తప్ప ఆ మేరకు మరెవరినైనా ప్రస్తుత సైగాన్ ప్రభుత్వం తన ప్రతినిధులుగా నిర్ణయించుకోవచ్చు ఆ ప్రభుత్వంలో మూడోవంతు మంది వియత్నాంగ్ ప్రతినిధులుంటారు మరో మూడోవంతుమేర క్యాథలిక్కులు బౌద్ధులు పారిస్‌లో ప్రవాసంలో ఉన్న దక్షిణ వియత్నామ్ వారూ తటస్థులూ ఉండవచ్చు

ప్రస్తుతం వియత్నామ్‌లో నిర్బంధంలో ఉన్న అమెరికన్ పైలట్ల విడుదలకు ముందే పరిష్కారం కుదుర్చుకోవడం అవసరమనే విషయం నిక్సన్‌కు తెలుసునని డాంగ్ అన్నారు

డాంగ్‌తో సమావేశం జరగనున్నందువల్లనే హనోయ్ నుండి బయలుదేరడం ఆలస్యమైనదని అమెరికన్ బృందంలోని వీస్ తెలిపారు

ఇక అమెరికన్ యుద్ధఖైదీలను వియత్నాంగ్ విడుదల చేసే అవకాశం లేదని అమెరికా మాజీ అటర్నీ జనరల్ రామ్‌సే క్లార్క్ నిన్న బోస్టన్‌లో మాట్లాడుతూ అన్నారు

విద్యకు కేటాయించే నిధులు చాలవని హయగ్రీవాచారి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 26

విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం 80 కోటి రూపాయలను కేటాయించినా చాలడం లేదు ప్రజల అవసరాలకు సరిపోదని అందువల్ల రోటరీక్లబ్ వంటి సంస్థలు విద్యాసంస్థల ఏర్పాటుకు తోడ్పడటం తగునని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి టి హయగ్రీవాచారి పేర్కొన్నారు

హైదరాబాద్ ఉత్తర విభాగం రోటరీ క్లబ్ సహాయంతో మూసాపేటలో నిర్మించిన పాఠశాల కొత్త భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు

దేశ జనాభాలో కొంచెం భాగం మీద భారం పడ్డారని విరికి తగు విద్య పొందకపోవడం కల్పించడం బృహత్తరమైన సమస్య అని రోటరీ క్లబ్ ఈ పాఠశాలకు మరో రెండు గదులను నిర్మించి ఇవ్వడం ఇతర పొరుగువారిని కల్పించడం ప్రశంసనీయమైనదని పంచాయతీరాజ్ మంత్రి అన్నారు

మూసాపేట గ్రామానికి గల మంచినీటి కొరత సమస్యను మంత్రి హయగ్రీవాచారి ప్రస్తావించారు మంచినీటి సదుపాయాన్ని కల్పించడానికి ప్రభుత్వం తోడ్పడగలదని తెలిపారు

తొలుత హైదరాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు లోకిరెడ్డి వసంగించారు రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆర్ ఎస్ బ్యాపేరి మంత్రికి జిల్లాపరిషత్తు అధ్యక్షునికి ఇతర ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు

మూసాపేట గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి రోటరీ క్లబ్ ఎంపిక చేసుకున్న తర్వాత చేసిన పనులను బి ఎన్ అగర్‌వాల్ వివరించారు ఆర్ ఎస్ మిత్తల్ కృతజ్ఞతలు తెలిపారు



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ మెయిన్ ఏజెంటు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - విశాఖపట్నం.

MJAC-1 (GEC-M) TEL

నిరాలా
ఆదాయకరమైనది





ఎక్కువ బట్టలను ఉతుకకలదు.

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని ఆత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను తగదగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి మన్నికమైన నీట్కు. సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

ASP-TIL-35 TEL

20వేల పంపుసెట్లు ఏర్పాటుకు పథకం

రాష్ట్రమంత్రి పి. నరసారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, సెప్టెంబర్ 26

రాష్ట్రంలో వ్యవసాయ పనులకు చేసే అత్యవసర సహాయ కార్యక్రమాల కింద 20 వేల పంపుసెట్లు ఏర్పాటు చేయడానికి కేంద్రం 7 కోట్ల రూపాయల వ్యయానికి ప్రతిపాదన ఉన్నట్లు రాష్ట్ర మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పి నరసారెడ్డి ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు చెప్పారు

గొల్లపూడిపరిశోధనా సహకార శిక్షణాజిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలుకు కోటి రూపాయలు ఖర్చుచేసే ప్రతిపాదన ఉన్నట్టు ఆయన చెప్పారు.

పులివెందుల, తుంగభద్ర ఎగువ కాలువల క్రింద 48లక్షల రూపాయలు వెచ్చించనున్నట్టు శ్రీ నరసారెడ్డి తెలియచేసారు

అత్యవసర సహాయ చర్యల కింద గోదావరి జిల్లాలో 82 లక్షల రూపాయల వెచ్చిస్తారనీ, అద్దంకి ప్రాంతంలో మెట్ట భూములకు నీటి సదుపాయం కలిగించేందుకు నాగార్జునసాగర్ మిగులు నీటిని వివిధ పథకాల ద్వారా నిలువ చేస్తారని ఆయన అన్నారు

గుంటూరు కాలువ మరమ్మతులకు మరో పదిలక్షలు మంజూరు చేసారనీ రబీ పథకం క్రింద రెండు కోట్ల 25 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించదలచినట్టు ఆయన చెప్పారు

23 లక్షల రూపాయల వ్యయంతో సాగర్ ఎడమ కాలువ క్రింద లిఫ్టిరిగేషన్ పథకాల కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు

79 లక్షల రూపాయల వ్యయంతో మరికొన్ని పథకాలను పరిశీలించేయోచన ఉన్నదని కూడా ఆయన చెప్పారు

దీనివల్ల ఈ ప్రాంతంలో 12వేల ఎకరాలకు నీటిపారుదల సదుపాయం లభిస్తుందనీ ఎకరానికి వందరూపాయల చొప్పున రైతులకు బ్యాంకులద్వారా రుణాలు లభింపజేయనున్నట్టు కూడా శ్రీ నరసారెడ్డి చెప్పారు

సాగర్ కుడికాలువ క్రిందకూడా ఇటువంటి పథకాలు చేపడే యోచన ఉన్నదా అనీ ప్రశ్నించగా ఆ ప్రతిపాదనలేదని ఆయన చెప్పారు కుడికాలువకన్నా ఎడమ కాలువ కింద అభివృద్ధి వెనుకబడి ఉన్నదని ఆయన అన్నారు

ఎనిమిదివేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించేందుకు వీలుగా నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద 16లక్షల రూపాయలు వ్యయంతో కార్యక్రమం చేపట్టనున్నట్టు ఆయన చెప్పారు

హత్యానేరంపై పబ్లిక్ స్కూల్ తోటమాలికి యావజ్జీవ శిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 26

బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో తోటమాలిగా పని చేస్తున్న తోట రంగయ్యకు భార్యను హత్యచేసిన నేరానికిగాను చీఫ్ సిటీమెట్రోపాలిటన్-అదనపు సెషన్స్‌జడ్జి శ్రీ వి నరసింహారావు నిన్న యావజ్జీవ కారాగార శిక్ష విధించారు

రంగయ్య, అతడిభార్య సోమమ్మ, తొమ్మిది సంవత్సరాల కొడుకు వెంకటరమణ పబ్లిక్ స్కూలు ఆవరణలోని వంట హోటల్‌లో ఉండుండేవారనీ డిసెంబరు 15వ తేదీ రాత్రి రంగయ్య రాతితో సోమమ్మను తలపైకొట్టి హత్య చేసారనీ ప్రాసిక్యూషన్ వారు అభియోగంచేసారు కొందరు దొంగలు తనను ఎక్కిళ్ళకి సంబాళికి కట్టివేసి, సోమమ్మను హత్యచేసినట్టుగా, చెప్పవలసిందిగా కాడుకు వెంకటరమణనుర గయ్య ఆదేశించినట్టు కూడా ప్రాసిక్యూషన్‌వారు పేర్కొన్నారు

'కేరళ ప్రభుత్వం కొనసాగడం ప్రజలకు అవమానకరం'

అవిశ్వాసతీర్మానంపై చర్చలో మార్క్సిస్టు నాయకుని విమర్శ

త్రివేండ్రం, సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

కేరళలో ప్రస్తుత ప్రభుత్వాన్ని సమర్థించడం రెండుకోట్ల 25 లక్షలమంది రాష్ట్ర ప్రజలకు అవమానకరమని ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానంమీద నేడు విధానసభలో చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ మార్క్సిస్టు నాయకుడు శ్రీ బాలనందన్ విమర్శించారు

సామాన్యుని కృంగదీసి, పెట్టుబడిదారులను మరింత ధనవంతులచేసేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు

పెట్టుబడిదారీ వర్గాలతో కేంద్రం లాలూచీపడిందనీ వారి ఆర్థికవిధానాలు అలియబెన్నప్పటికీ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని విమర్శించిన మితవాద కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎలాపొందగలుగుతున్నదని ఆయన విమర్శించారు

బస్సుచార్జీల హెచ్చింపు పట్ల నిరసనగా జనసంఘ్ ప్రదర్శన

హైదరాబాద్ సెప్టెంబర్ 26

బస్సు ఛార్జీల హెచ్చింపువల్ల నిరసన ప్రకటించడం సుమారు 30మంది జనసంఘ్ కార్యకర్తలు నేడు బార్కిబార్ వద్ద ఆర్ టి సి బస్సులముందు బైఠాయించి ప్రదర్శనలు జరిపారు

జనసంఘ్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి మీర్‌చౌక్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు

రవాణామంత్రి కొన్ని పొరపాట్లుజరుగుతున్నాయనీ ప్రభుత్వం ప్రకటనద్వారా ఆందోళనను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు జనసంఘ్ నగర కమిటీ త్వరలో సమావేశమై భావికార్యక్రమాన్ని గూర్చి నిర్ణయిస్తుంది

భూమి అమ్మకము

1. ఒక బావి, పంపుసెట్ మరియు మూడు నివాస గృహములతో సేద్యం క్రింద ఉన్న ఎనిమిది ఎకరముల భూమి.
2. విజయవాడ మెయిన్‌రోడ్‌పైన నరూర్ నగర్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ కాలనీకి, సిరిస్ ఫ్యాక్టరీకి ఎదురుగా, హౌసింగ్ కాలనీకి, లేదా ఫ్యాక్టరీలకు అనుకూలంగా ఉన్నట్టి ఎనిమిది ఎకరముల భూమి.

సంప్రదించండి: ఫోన్ నెం: 32540.

ఉదయం 7 గంటల నుండి 10 గంటలు
సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల మధ్యన

పొగ రూపంలో ఫ్యూయల్ కాలిపోతున్నదా?
మైకో సర్వీసు పొందండి



దగ్గరలో ఉన్న మైకో సర్వీసు స్థానానికి వెళ్లండి. బాగాలైన మైకో స్పేర్ పార్టులన్నీ దొరుకుతవి — ఎలిమెంట్లు, జెట్‌పంపీ వాల్వులు, నాజిల్స్, ఫిల్టర్ జాకెట్లు మొదలైనవి. అంతేకాదు — మైకో తయారుచేసిన నిపుణులైన పనివారి సర్వీసు కూడా లభిస్తుంది. బర్నింగ్‌లో ఫ్యూయల్ అదా అయిపోతుంది, పూర్తి పవర్‌తో పనిచేసేటట్టుగాను వారు చూస్తారు.

MICO SERVICE

అధికారయుతులైన విక్రయందారి :
● ప్యారమౌంట్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
దుర్గ భవన్, 141, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

నెరోలాక్ పెయింట్ విక్రేతల అభివాదం

నెరోలాక్ గుడి ద్వారా

రంగు నగరం, (మా రంగు విలేఖరి). నెరోలాక్ పెయింట్ విక్రేతలు యిచ్చిన ఘన స్వాగతాన్ని అందుకున్న సందర్భంలోని అభినందన సమావేశంలో వారిని ఉద్దేశ్యించి మాట్లాడుతూ, స్త్రీలు గృహాలంకరణను గూర్చి ఊహించిన రంగు రంగుల స్వప్నాల్ని నిజం చేసే విషయంలో మీకు ఒక ప్రత్యేక స్థానం ఉంది అన్నారు నెరోలాక్ గుడి. మీ యొక్క సహకారం చేతనే యీ నాడు అసంఖ్యాకమైన గృహాలు నెరోలాక్ రంగులతో మెరిసిపోతున్నాయని అన్నారు



మీయొక్క యీ సహకారం నాకు ఎప్పుడూ లభిస్తుందని ఆశిస్తున్నాను. ఇంకా ఎక్కువ మంది యిళ్ళను ఆనందంతో, ఆకర్షణీయమైన రంగులతో నింపే నా ఆశయం అప్పుడే నెరవేరుతుంది. ఈ విషయంలో కొనుగోలుదారులకు ఏవన్నా చిక్కులుంటే నిస్సంకోచంగా నాతో చెప్పండి. నేనూ మీరూ, మీరూ నేనూ ఎంత దగ్గరగా వస్తే అది మనం ఒకళ్ళని ఒకళ్ళు తెలుసుకోవటానికి వీలు పడుతుంది. దీనిలోనే మీ యొక్క నా యొక్క, మన అందరి యొక్క క్షేమం, లాభం ఉంది. ఏ రకమైన అలంకరణకైనా, ఏ రకమైన రంగు వెయ్యటానికైనా ఇదే నెరోలాక్ పెయింట్లు వాడండి.



నెరోలాక్ వాడండి! ఆనందాన్ని పొందండి!!

U-GM 14 TL

వైవాహిక జీవితాన్ని ఆరోగ్యప్రదంగాను సంతోష ప్రదంగాను గడుపుటకు మార్గదర్శకులు

శాస్త్రీయ పద్ధతిలో స్త్రీవిత్తులకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందుటకు సెక్సు స్పెషలిస్టును సంప్రతించండి 22 సంవత్సరాల అనుభవం డా॥ రాజ్ (గవర్నమెంట్ రిటైర్డు) నిరసము పరిమల బలహీనత చికిత్స ద్వారా నయం చేసి కొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతము చేసుకోనండి పరిమల బలహీనత మందుల ద్వారానే గాక ఎలెక్ట్రిక్ చికిత్సద్వారా కూడా నయం చేయబడును సంప్రదించు వేళలు ఉ 8-00 నుండి 1-00 గం॥ సా॥ 4-00 నుండి రా॥ 9.30వరకు

రాజ్ మెడికల్ హాల్
(ESTD: 19
మొదటి అంతస్తు సికింద్రాబాద్ మేరీ రోడ్ (మనోహర్ టాకీసువద్ద)
సికింద్రాబాద్ ఫోన్ : 72184

ఆఖరు 2 రోజులు



సంగమ్-హైదరాబాద్
రోజూ: 2-30, 6-00 9-30
జగదీష్-వనపర్తి

22వ సంయుక్త వారం

తప్పక చూడండి!



రోజూ 2-15 6-00. 9-30
ఒప్పందం ప్రకారం ప్యారడైజ్‌లో రెండురోజులు మాత్రమే

సుదర్శన్ హైదరాబాద్
ప్యారడైజ్ సికిందరాబాద్
సరోజ్-వరంగల్
పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

విజయవంతమైన 7వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు; 2-30. 6-00, 9-30.



శాంతి
ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్
రాజేశ్వర్ సికిందరాబాద్
రాజరాజేశ్వరి వరంగల్
రాఘవమహాల్ ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్
రామకృష్ణ: 70 యం॥యం॥ ఉదయం 11-00గంటల నుండి 1-00 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటలనుండి 7 గంటలవరకు
సుధ, ప్యారడైజ్: ఆటల వేళలో

29వ తేదీ శుక్రవారం మ॥ 12 గంటలకు
గొప్ప ప్రారంభం

అమర్ రాయ సమర్పించు
షెహజాదా

నిర్మాత
సురేందర్ కపూర్
దర్శకత్వం
కె శంకర్
సంగీతం
ఆర్ డి బర్మన్
తా॥ రాజేశ్వరన్నా, రాజ్ మదన్‌పురి, శరవ్‌దిలాన్ పండరీబాయి, వీణ

శుక్రవారం నుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-00 2-15 6-15. 9-30.
(మొదటి భారతీయ చిత్రము)
రామకృష్ణ-70 యం॥యం॥ (ఎయిర్‌కండిషన్డ్-హైదరాబాద్)
సుధ (శాలిబండ హైదరాబాద్)
ప్యారడైజ్ (ఎయిర్‌కూల్డ్ సికింద్రాబాద్)

Printed by K. R. Lakshmiah B.A. for the Proprietor of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry.

శ్రీకాకుళం జిల్లాలో తుపానువల్ల మందకోట్ల నష్టం

సత్వర సహాయక చర్యలకై గొతు లచ్చన్న విజ్ఞప్తి

విజయవాడ సెప్టెంబర్, 26 (యు ఎన్.ఐ)

ఇటీవలి తుపానువల్ల శ్రీకాకుళంజిల్లాలో వందకోట రూపాయల మేరనష్టం వాటిల్లినదని శ్రీ గొతులచ న్న చెప్పారు

తుపాను బాధితులకు వెంటనే సహాయం అందజేయాలని ఆయన కోరారు

వరుసగా రెండుసార్లు తుపాను సంభవించడంవల్ల అసలే వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు అపారనష్టం వాటిల్లినదని ఆయన చెప్పారు

సహాయక చర్యలకై పదికోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ప్రధానికి ముఖ్యమంత్రికి ఆయన టెలిగ్రామలు పంపారు

శ్రీకాకుళం జిల్లాలో ఇమారు 28వేల మంది వరద బాధితు గురియైనారని ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటి కార్యదర్శి శ్రీ ఎ చక్రపాణి చెప్పారు

విడుదలైన అమెరికన్ యుద్ధఖైదీలు రేపు న్యూయార్క్ చేరిక

న్యూయార్క్, సెప్టెంబర్ 26 (ఎ పి)

దక్షిణ వియత్నామ్ విడుదల ప్రభుత్వం విడుదలచేసిన ముగ్గురు అమెరికన్ యుద్ధ ఖైదీలు మాస్కో కోపెన్ హాగెన్‌లమీదుగా గురువారం రాత్రి న్యూయార్క్ చేరుతారని వియత్నామ్ యుద్ధ వ్యతిరేకవర్గ ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు

త్వరలో కొలంబోలో బంగ్లాదేశ్ హైకమిషన్

కొలంబో సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

త్వరలోనే కొలంబోలో బంగ్లాదేశ్ హైకమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ముజీబ్ ప్రత్యేకదూత కె పన్ని నిన్న ఇక్కడ తెలిపారు

మహబూబ్‌నగర్ జిల్లాలో సహాయక పనులకు రెండుకోట్లకై విజ్ఞప్తి

ప్రస్తుతం మంజూరు చేసిన నిధులు సరిపోవని కె. కె. రెడ్డి అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 26

తీవ్ర అనావృష్టికి గురైన మహబూబ్‌నగర్ జిల్లాలో సహాయ కార్యక్రమాల అమలుకు 2 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె కె రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

అన్ని జిల్లాలకన్నా మహబూబ్‌నగర్ జిల్లా పెద్దదనీ, ప్రస్తుతం కేటాయించిన నిధులు సహాయ కార్యక్రమాలకు సరిపోవనీ ఆయన అన్నారు

పనపర్తి

మహబూబ్‌నగర్ జిల్లాలో మిగతా తాలూకాలకన్నా పనపర్తి తాలూకాలో కరువువల్ల పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయనీ కరువు సహాయక కార్యక్రమాలకు ప్రస్తుత మంజూరు చేసిన నిధులవల్ల వ్యవసాయ కూలీలందరికీ ఉపాధికల్పించలేకపోతున్నారనీ అందువల్ల మరిన్ని నిధులను మంజూరు చేయాలనీ పనపర్తి శాసనసభ్యుడు శ్రీ అయ్యప్ప ఇటీవల విలేకరులతో మాటాడుతూ అన్నారు

ఆహార కొరత తీవ్రంగా ఉన్నప్పటికి బాలిసన్ని బోర్ దుకాణాలు లేవనీ, మొత్తం తాలూకాలో 28 బోర్ దుకాణాలు మాత్రమే ఉన్నవనీ ఆయన అన్నారు

మూడువేల ఎకరాల ఆయకట్టుకు నీటి సదుపాయం కలిగించే శంకర సముద్రం రెండువుల్లో ఒక్క నీటిచుక్క లేదనీ రెండు ముడుగుగా వర్షాలు కురిసినప్పటికి పశుగ్రాసంకూడా మొలకెత్తలేదనీ ఆయన అన్నారు ఈ పరిస్థితిని మార్కెటింగ్‌శాఖ మంత్రి శ్రీ మునుస్వామి శ్రీ స్వామినాథన్‌లతోపాటు తాను సందర్శించినట్లు ఆయనచెప్పారు

తాలూకా ఆఫీసులచుట్టు రైతులు తిరిగి తిరిగి పోతున్నారనీ తక్కావిరుణాలువారికి లంచం లేదనీ ఆకలితో వసులుంటున్న పేదలకు సహాయ పడడానికి ప్రభుత్వం ముందుకు రావాలని శ్రీ అయ్యప్ప విజ్ఞప్తి చేసారు

జడ్చర్ల

జడ్చర్ల తాలూకాలో కరువు నివారణ సహాయ కార్యక్రమాల కింద చిన్న తరహా నీటి పనులు మరమ్మత్తులను ప్రారంభించారనీ బావులను లోతుగా తవ్వడంవంటి పనుల చేపట్టడంవల్ల కూలీలకు పని లభిస్తుందనీ జడ్చర్ల శాసనసభ్యుడు శ్రీ నరసప్ప అన్నారు.

ఈ పంటను రక్షించుకో గలిగే పక్షంలో ఆహార సమస్య పరిష్కారం సమస్య కొంత మెరుగు పడుచుందని ఈ విలేకరితో మాటాడుతూ ఆయన అన్నారు

బావులను లోతు తవ్వించే కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేసారు

భద్రతా మండలిలో జపాన్‌కు శాశ్వత సభ్యత్వానికి సూచన

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 26 (యు పి ఐ)

భద్రతామండలిలో జపాన్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలని తాము అభిప్రాయపడుతున్నట్టు అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ నిన్న చెప్పారు

ఐక్యరాజ్యసమితి కార్యకలాపాల నిర్వహణ పద్ధతులను మెరుగుపరచవలసి ఉన్నదనీ ఆర్థిక పరిస్థితులకు అనుగుణమైన రీతిలో వ్యవస్థాపరమైన మార్పులు అవసరమనీ రోజర్స్ చెప్పారు

భద్రతామండలి తన పలుకుబడినీ అధికారాన్నీ నిలబెట్టుకొనేందుకు వీలుగా ప్రస్తుత శాశ్వత సభ్యత్వదేశాలు తమకు మరికొన్ని ప్రముఖ దేశాలకుకూడా శాశ్వత సభ్యత్వంలభించేలా మార్గాలను పరిశీలించాలని ఆయన అన్నారు ఈ సందర్భంలో జపాన్‌ను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు

అంతర్జాతీయ రంగంలో దౌత్యపరమైన చర్యలను అరికట్టడానికి చర్యలు గైకొనడానికి సంబంధించి ఒక ఒప్పందం కుదుర్చుకునే నిమిత్తం వచ్చే సంవత్సరం ఆరంభంలో ప్రపంచ రాజ్యాల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జనరల్ అసెంబ్లీకి ఒక ఒప్పంద ముసాయిదా ప్రతిపాదనూ ఆయన సూచించారు

'భారత్-బ్రిటన్ వాణిజ్య సమస్యల పరిష్కారం సాధ్యమే'

ఢిల్లీలో చర్చల అనంతరం రిప్సన్ ఆశాభావం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 26 (పి టి ఐ)

వచ్చే జనవరి ఒకటవతేదీన యూరప్ రాజ్యాల ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ నమోదుచేయడంవల్ల భారతదేశ వాణిజ్యానికి సంబంధించి ఉత్పన్నమయ్యే సమస్యలకు తాము పరిష్కారమార్గాలు అన్వేషించడం సాధ్యమేనని బ్రిటిష్ మంత్రి రిప్సన్ ఆశాభావం వెలిబుచ్చారు

ఢిల్లీలో నాయకులతో చర్చలు జరిపిన అనంతరం నిన్న పత్రికా విలేకరులతో మాటాడుతూ ఆయన పై విధంగా చెప్పారు

కాశ్మీర్ సంఘటనలో విభేదాలు

శ్రీనగర్ సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

శ్రీనగర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని మొత్తం 28 స్థానాలూ గెల్చుకున్న ఐక్య సంఘటనలో విభేదాలు ఏర్పడినట్టు అక్కడి వర్గాల వారు తెలిపారు

షేక్ అబ్దుల్ నాయకత్వాన ఆ సంఘటన ఏర్పడింది

సభ్యుల ప్రమాణ స్వీకరణఅనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిన్న వాయిదా పడింది నాయకుని ఎన్నికపై ఆ సంఘటనలో విభేదాలు ఉత్పన్నమైనట్టు తెలుస్తున్నది ప్రభుత్వం నియోగించిన పెటిషనర్ ఎంటి నాయకుడు మీర్జాఅఫ్జల్ బేగ్ ఒకరిపేరు సూచించగా అవామీ యాక్షన్ కమిటి అధ్యక్షుడు మౌల్వీఫరూక్ మరొకరిపేరు సూచించారు

ఇండోచైనాలో శాంతి సాధనకు మలేసియా ప్రతిపాదనలు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 26 (ఎ పి)

ఇండోచైనాలో సుస్థిర శాంతి సాధనకు మలేసియా కొన్ని ప్రతిపాదనలు చేస్తున్నట్టు మలేసియా నిన్న ప్రకటించింది

నేడే చూడండి
ఎన్ ఎ టి వారి
సీతారామ కళ్యాణం
కొత్త ప్రింటు
తా॥ ఎన్ టి రామారావు హరనాథ్ బి సరోజ గిరాంబరి, వగైరా
కమల్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30 గం॥
పి ఎస్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

అక్కినేని చలనచిత్రోత్సవం

సటసాప్రొడ్యూట్, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు 49వ జన్మదిన సందర్భంగా సమర్పించే చిత్ర తోరణం 27-9 72 నుండి 8-10-72 వరకు ప్రతి రోజు ఒక చిత్రం.

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

నేడు: మాంగల్యబలం
రేపు: మంచికుటుంబం
29-9-72న తోడికోడళ్లు
30-9-72న దొంగరాముడు
1-10-72న దేవదాసు
2-10-72న పూలరంగడు
3-10-72న ఆరాధన
4-10-72న మంచిమనసులు
5-10-72న భలేరాముడు
6-10-72న ఆత్మీయులు
7-10-72న ఆత్మబలం
8-10-72న అంతస్తులు

అంజలి-సికిందరాబాద్

ఆకాశవాణి

గురువారం
28-9-1972

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 మా కిముఖాన్ 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-02 ఆంగములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-06 తెలుగులో వార్తలు 7-15 సంగీత పఠిక (విజయవాడనుండి రిలే) 7-30 సంస్కృత పరిచయం 7-45 లలిత సంగీతం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగములో వార్తలు 8-20 షేకినాసర్ సాహెబ్ నాదస్వరం 9-00 వాతావరణ నూతన ప్రసారసమాప్తి

ప్రసారము 2

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 హరినాగభూషణం కీర్తనలు 12-20 హిందీవార్తలు 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-30 కె ఎస్ ఆర్ బాలకృష్ణశాస్త్రి 1-59 వాతావరణ సూచన, 2-00 ఆంగములో వార్తలు 2-10 ప్రసారసమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 కుమార్ పిస్సే 5-55సుమధుర సంసారం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 ప్రసార విశేషాలు 6-30 బాలవిహార్ 6-55 వేద్య సమాచారం 7-00 అనగ అనగ కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇలూ బాకిరి 7-30 మీరు కోరిన పాటలు 8-00 ఆంధ్ర వదేశ్‌లో శతాయుష్కులు (సంగీతం 8-15 లలిత సంగీతం 8-30 అడగండి చెబుతాం దూరదర్శకం 8-45 జానపద గేయాలు 8-45 హిందీలో వార్తలు కడప మాత్రము 9-00 ఆంగములో వార్తలు 9-15 బాలమురళి కీర్తనలు 9-30 రేడియో సంగీత సమ్మేళనం (బెంగుళూరు వలె) 12-00 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఈశ్వరమల్లా తరేనామ్ 7-00 హిందీలో వార్తలు యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 లలితసంగీతం 7-20 ప్రసంగం (ఉర్దూ) 7-30 పిల్లిగానే 7-50 యూనివర్సిటీ తెల్పకే లియే 8-10 చిత్రసీమ 8-20 పాశ్చాత్యసంగీతం 8-50 ఉర్దూలో వార్తలు 9-00 కుమార్ పిస్సే 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 2-00 పిల్లిగానే 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్లిగానే 2-30 ఉత్తర ప్రాథమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 నుగం సంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5-30 కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-05 హిందీలో తీపి 6-10 విద్య కార్యక్రమాలు (ఉర్దూ 6-40 పిల్లిగానే 7-00హిందీలో వార్తలు 7-02 కార్యక్రమావళి 7-05 హిందుస్తానీ సంగీత. 7-20 భారతదర్శిని కడపటి కార్యక్రమము 7-50 వార్తాలహరి 8-00 హిందీలో వార్తలు 8-02 కార్యక్రమ విశేషాలు 8-05 ప్రసంగం (హిందీ 8-15 రేడియో వారా ప్రసారం 8-45 హిందీలో వార్తలు 9-00 నెరంగ్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 కుమార్ పిస్సే 9-45 నెరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

అదిస్‌అబాబా విందుకు చైనారాయబారి హాజరు

అదిస్‌అబాబా సెప్టెంబర్ 26 (యు ఎన్ ఐ)

రాష్ట్రపతి వి వి గిరి గౌరవార్థం ఇథియోపియా చక్రవర్తి హైలుసెలాసీనిన్న ఇక్కడ ఏర్పాటుచేసిన విందుకు చైనా రాయబారి ఉపివెన్ హాజరైనారు

కళాభవన్‌లో చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం

ఆంధ్రభూమి వతినిధి

హైదరాబాదు సెప్టెంబర్ 26

రాష్ట్ర లలిత కళా అకాడమీ ఏర్పాటు చేసిన 11వ చిత్రకళా ప్రదర్శనకు వజీర్ సులాన్ కంపెనీ చైర్మన్ శ్రీ ఎ ఎం లాల్ ఇటీవల ఇక్కడి కళాభవన్‌లో ప్రారంభోత్సవం చేశారు

అకాడమీకి అందిన మొత్తం 203 చిత్రపటాలు, శిల్పాలు, గ్రాఫిక్స్‌లో 76 కళాఖండాలను మాత్రమే ప్రదర్శనలో ఉంచారు

అకాడమీ గౌరవ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ గుప్త అతిథులకు స్వాగతం చెప్పారు

ప్రదర్శనలోని ఉత్తమ చిత్రాలు రచించిన ఈ క్రింది పదిమంది చిత్రకారులకు శ్రీ లాల్ ఒక్కొక్కరికి ఐదువందల రూపాయల వంతున నగదు బహుమతులను అందజేసారు డి దొరస్వామి ఎం ఈశ్వరయ్య పి గౌరీశంకర్ కుమారి కవితాదేవుస్కార్, కె లక్ష్మాగౌడ్ ఎ ప్రేమరాజు డి ఎల్ ఎన్ రెడ్డి శ్రీమతి సుధుచిచందా సూర్యప్రకాశ్, యాదగిరి రావుకు పీటిని అందజేసారు

శ్రీ శేషగిరిరావు వందన సమర్పణ చేసారు

ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 8 గంటల వరకు ఈ ప్రదర్శనను తిలకించవచ్చు. అక్టోబర్ 15వ తేదీ వరకు ఉంచుతారు

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
26-9 72

తంబొన్నులు	115-00	120-00
ఎపి "	110-00	114-00
పచ్చ "	110-00	112-00
పసుపు	185-00	255-00
కందులు	140-00	150-00
ఎర్రకందులు		
దిన్నవి	120-00	130-00
పెసలు	160-00	165-00
మినుములు	190-00	195-00
శనగలు	130-00	135-00
ఉలవలు	107-00	108-00
బలమ	140-00	200-00
సజ్జలు	92-00	94-00
జొన్నలు	95-00	96-00
మక్కజొన్నలు	75-00	80-00
మిర్చి	270-00	325-00
చింతపండు	150-00	210-00
ఎలిగడ్డ	40-00	60-00
ఉలిగడ్డ	45-00	48-00
గోధుమలు	102-00	120-00
కుసుమలు	128-00	132-00
నువ్వులు	274-00	300-00
ఇతాతి పలుకులు		
పెద్దవి	220-00	222-00
ఆముదాలు	150-00	152-00
పెద్ద కందిపప్పు	210-00	220-00
దిన్న కందిపప్పు	185-00	195-00
మినప పప్పు	300-00	305-00
పెసర పప్పు	215-00	220-00
శనగ పప్పు	150-00	153-
పిరిశనగ పప్పు	190-00	200-00
చనిగలు	125-00	150-00
ఇతాతికాయ	125-00	145-00
సొంటిలు	165-00	170-00

శుక్రవారం 29 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల
ఉదయం 11-30 గంటల ఆటతో ప్రారంభం
శుక్రవారంనుండి ఆదివారంవరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 6-15, 9-30.

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

వెంకటేశ్ ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్
చిత్రాణి సికిందరాబాద్
నవీన్ వరంగల్
రమేష్ నిజామాబాద్

అడ్వాన్స్ బుకింగ్: "వెంకటేశ్"లో రోజూ ఉ॥ 11-00 గంటల నుండి మ॥ 1-30 గంటల వరకు, సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరదతికి కలదు. "చిత్రాణి" లో ఆటల వేళల్లో మాత్రమే.